బిల్లు చేయాలంటే లంచం తప్పదన్నాడు..

- ఏసీబీ వలలో ఔట్ సోర్సింగ్ సైట్ ఇంజనీర్
- రూ.8వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



పట్టుబడ్డ టీజీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ సామల రమేష్

6

గ్రూప్-1లో మెరిసిన రత్నాలు

ఉమ్మడి జిల్లా నుంచి పలువురు ఉన్నత ఉద్యోగాలకు ఎంపిక



తేజస్వినిరెడ్డి తౌటం రోహిత్



బానోతు వనజ కూస రవికుమార్ అల్లెపు మౌనిక ఉదయ్‌కుమార్ బొక్క సుధీర్

- పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచే ఎక్కువ
- పట్టుదలతో ఏళ్ల తరబడి శ్రమించి విజయకేతనం
- 4వ ర్యాంకుతో ఆర్డీవోగా తేజస్వినీ రెడ్డి
- 13వ ర్యాంకుతో డిప్యూటీ కలెక్టర్‌గా తౌటం రోహిత్
- డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన జూనియర్ లెక్చరర్ వనజ
- ఏజెన్సీ పల్లె నుంచి ఎంపీడీవోగా కూస రవికుమార్
- డీఎస్పీగా ఎంపికైన పంక్చర్ షాప్ నిర్వాహకుడి కూతురు
- గత ఏడాది తమ్ముడు సివిల్స్... ఇప్పుడు అన్న గ్రూప్-1...
- రఘునాథపల్లిలో ప్రతిభచాటిన కొయ్యడ బ్రదర్స్
- ఆయా కుటుంబాల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు

ప్రతిభ వికసించింది.. పట్టుదల ఫలించింది.. 'శ్రమయేవ జయతే' అనే సూక్తి తన శక్తిని చాటింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో ఉమ్మడి జిల్లా నుంచి పలువురు ఉన్నత ఉద్యోగాలు సాధించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత మొట్ట మొదటి గ్రూప్-1 నియామకాలు ఎట్టకేలకు కొలిక్కి రావడంతో విజేతల కలలు ఫలించినట్లయింది. 4వ ర్యాంకుతో జిన్నా తేజస్వినీ రెడ్డి ఆర్డీవో, 13వ ర్యాంకుతో తౌటం రోహిత్ డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం సాధించారు. అలాగే జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న వనజ డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. జేడీ మల్లంపల్లిలో పంక్చర్ షాప్ నిర్వాహకుడి కూతురైన మౌనిక ఏకంగా డీఎస్పీ జాబ్ కొట్టింది. రఘునాథపల్లికి చెందిన కొయ్యడ ఉదయ్ మునిసిపల్ కమిషనర్‌గా ఎంపిక కాగా, ఆయన తమ్ముడు ప్రణయ్ గత ఏడాది ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. ఇంకా అనేకమంది ప్రతిభావంతులు ఉత్తమ ర్యాంకులతో కొలువులను కైవసం చేసుకున్నారు. విజేతల్లో ఎక్కువ మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం.

- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్

7

మాజీ మేయర్ గుండా ప్రకాష్ అరెస్టు

- చిట్టీ లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వనందుకు కేసు
- పరకాల సబ్‌జైలుకు రిమాండ్



వరంగల్ లీగల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): చిట్టీ సభ్యులకు డబ్బులు ఇవ్వకుండా మోసానికి పాల్పడిన భవిత శ్రీ చిట్‌ఫండ్ చైర్మన్, మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావుపై చీటింగ్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం పోలీసులు ఆయనను కోర్టుకు హాజరుపర్చగా 15 రోజుల పాటు రిమాండ్‌కు పంపుతూ రెండో అదనపు మున్సిప్ మెజిస్ట్రేట్ ఇన్‌చార్జి, హనుమకొండ జిల్లా మొదటి అదనపు మున్సిప్ మెజిస్ట్రేట్ శ్రావణ స్వాతి చింతాడ ఆదేశాలు జారీ చేశారు. ఇదే కేసులో మరో ఇద్దరు నిందితులు భవితశ్రీ చిట్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ తాటిపెల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగరాజు, గుమస్తా సుశాంత్ పరారీలో ఉన్నట్లు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హనుమకొండ జిల్లా పరకాల గ్రామానికి చెందిన వంగల పరమానందం భవితశ్రీ చిట్‌ఫండ్‌లో సభ్యుడిగా చేరాడు. 2021 ఏప్రిల్ 14న చిట్టీకాలం పూర్తికాగా, సుమారు రూ.1,60,89,768 చిట్టీ డబ్బులు చిట్ ఫండ్ నుంచి రావల్సి ఉంది. అయితే చాలా రోజులు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. అనంతరం రూ.37లక్షల 50వేలు బదిలీ చేశారు. మిగతా రూ.1,23,39,768 ఇవ్వకుండా ఏదో కారణం చెబుతూ వాయిదా వేస్తూ వచ్చారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ప్రకాష్‌రావుతో పాటు మరో ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చారు. న్యాయమూర్తి కేసు విచారణ చేసి 15రోజులపాటు పరకాల సబ్ జైలుకు రిమాండ్‌కు పంపుతూ ఆదేశాలు జారీ చేశారు.

నిట్‌కు రెండో క్యాంపస్

- మరో 150 ఎకరాల స్థలం కేటాయించాలి
- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి డైరెక్టర్ సుబుధి లేఖ
- ధర్మసాగర్, మడికొండ, జనగామను పరిశీలించాలని వినతి

7

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖల స్థిరాస్తి, నా క్లయింటు **చింతం రత్నమాల భర్త : సూర్యనారాయణ,** ఇంటి నెం: 11-24-97, శాతవాహనపురి, దేశాయిపేట్ రోడ్, వరంగల్ గార్కి చెందినది, సదరు భూమిపై గౌరవ 3వ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వరంగల్ నందు, **శ్రీమతి పనికెల విజయలక్ష్మి, పనికెల రెవంత్** లపై **O.S. 749/2015** పర్మినెంట్ ఇంజక్షన్ కోసం దావా వేసి నా క్లయింట్ గెలిచినారు. అయినప్పటికి **శ్రీమతి పనికెల విజయలక్ష్మి** మరి కొంత మంది వ్యక్తులు కలిసి తప్పుడు దస్తావేజులు సృష్టించి అక్రమంగా ప్రవేశిస్తూ, అమ్మటానికి ప్రయత్నం చేయుచున్నారని తెలిసింది కావున సదరు భూమిపై ఎవ్వరైనా, ఏవిధమైనా లావాదేవీలు జరిపినచో అవి చెల్లనేరవని సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నైనది.

షెడ్యూల్ ఆస్తి

సర్వే నెం: 130/L (పాతది), 130/L1 (కొత్తది) ఏనుమాముల గ్రామం, మరియు మండలం, వరంగల్ జిల్లా వ్యవసాయ భూమి విస్తీర్ణం 0-30 గుంటలు, గల దాని **హద్దులు : తూర్పు :** అమ్మిన వారి భూమి, **పడమర :** కె.అశోక్ గారి భూమి, **ఉత్తరం :** దుర్గయ్య గారి భూమి, **దక్షిణం :** దారి

Sd/- VIJAYVARDHAN YADAV B.Sc,M.B.A,L.L.B,
Advocate
H.No: 28-1-123, Vill: Pegadapally,
Mdl: Hasanparthy, Dist :- Warangal,
Cell.No: 8686864004, 9848140961



VAAGDEVI ENGINEERING COLLEGE
An Autonomous institution | Accredited by NAAC with 'A+' Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
CET CODE: VGWL Khammam Road, Bollikunta, Warangal-506 005, Telangana State

ADMISSION NOTIFICATION - M.TECH/MBA & MCA category 'B' SEATS FOR THE A.Y.2025-26

Candidates seeking admissoin into M.Tech - VLSI System Design, M.Tech - Computer Science and Engineering Specializations, MBA & MCA courses under Category 'B' seats for the academic year 2025-26 should apply in the prescibed application form. The candidates may obtain application form from the college office or download from the college website.

Last date for submission of filled - in application along with neccessory documents is 03.10.2025 by 05:00 pm.

Note: Admissions will be made as per the TSCHE guidelines.

Date: 25.09.2023 Sd/- Principal

88865369699 / 6301009369 www.vecw.edu.in

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద ఈ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు నం.1)మెసర్స్ అన్నపూర్ణ ఎంటర్‌ప్రైజెస్, పి. నం.4-105-4, బాలాజీ నగర్, ఏనుమాముల, వరంగల్-506002. నం.2) శ్రీ ఎమ్.బోదకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగం, ఇం.నం.11-22-588, ప్రతాపరుద్ర వీధి, కాశిబుగ్గ, వరంగల్-506002. నం.3) శ్రీమతి బోదకుంట్ల శ్రీలత, భర్త బోదకుంట్ల రవి శంకర్, ఇం.నం.11-22-588, ప్రతాపరుద్ర వీధి, కాశిబుగ్గ, వరంగల్-506002. వారి నుండి 30.06.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 29.06.2025 నాటికి రూ.81,18,446/- (రూపాయలు ఎనభై ఒక్క లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలభై ఆరు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే ఈ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి

షెడ్యూలు-E: (శ్రీ ఎం. బోదకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగంకు చెందిన ఆస్తి) రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు వరంగల్ (అర్బన్) సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో వరంగల్, వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని వరంగల్ అర్బన్ జిల్లా & మండలం, మెట్టువాడ రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం.526లో 1240.00 చ.గ.లకు సరిసమాన లేదా 1036.76 చ.మీ.ల విస్తీర్ణ ఖాళీ ప్లాట్ నం.లు 18,19,20,21,22 &23 యావత్తు. సరిహద్దులు: తూర్పు: 30 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్, పశ్చిమం: 30 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్. ఉత్తరం: ఖాళీ ప్లాట్ నం.లు 17 & 24. దక్షిణం: 40 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 1,20,00,000/-
(రూపాయలు ఒక కోటి ఇరవై లక్షలు మాత్రమే)

ఈ-వేలం వివరాలు

ఈ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
18-10-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్-506002. టెలిఫోన్ నం. 0870-2421124, సెల్ నం. 9347205227

ఈ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్-506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 0870-2421124, సెల్ నం. 9347205227లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. ...

స్థలం : కుంబకోణం, తేది : 24-09-2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయము: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

చీర్స్.. చీర్స్..



వరంగల్ క్రైం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మద్యం షాపుల టెండర్‌కు లైసెన్స్‌ల గడువు పూర్తికాక ముందే ప్రభుత్వం రెండు నెలల ముందే నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో రూ.2లక్షలు ఉన్న టెండర్ ఫీజు(నాన్ రిఫండబుల్)ను ఈసారి రూ.3లక్షలకు పెంచి ప్రభుత్వ ఖజానా నింపేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో 2025-27 మద్యం పాలసీని అమలు చేసేందుకు జిల్లాల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు అంతా సిద్ధం చేశారు.

రిజర్వేషన్ల డ్రా తీసిన కలెక్టర్లు

మద్యం షాపులలో ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం గౌడ్స్‌కు 15శాతం రిజర్వేషన్లు కేటాయించింది. గురువారం మద్యం షాపుల టెండర్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించిన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, సత్య శారదల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, హనుమకొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, వరంగల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో రిజర్వేషన్లకు డ్రా తీశారు. వరంగల్ రూరల్‌లో 57 వైన్‌షాపులు ఉండగా, వరంగల్ అర్బన్‌లో 67 షాపులు ఉన్నాయి. లక్కీ డ్రాలో వరంగల్ రూరల్‌లో ఉన్న 57షాపులకు గౌడ్స్‌కు 14, ఎస్టీలకు 2, ఎస్సీలకు 6షాపులు కేటాయించారు. వరంగల్ అర్బన్‌లో 67 షాపులకు గౌడ్స్‌కు 15 షాపులు, ఎస్సీలకు 10, ఎస్టీలకు ఒక షాపు కేటాయించారు.

గత టెండర్‌లో 7,500 దరఖాస్తులు

గత మద్యం పాలసీలో రూ.2లక్షల నాన్‌రిఫండబుల్ ఫీజు ఉన్నప్పుడు వరంగల్ రూరల్‌లో సుమారు 2,500 దరఖాస్తులు రాగా, వరంగల్ అర్బన్‌లో 5,000 దరఖాస్తుల వరకు వచ్చినట్లుగా ఆబ్కారీ లెక్కలు చెబుతున్నాయి. ఆ లెక్క ప్రకారం రూ.150కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వచ్చాయి. ఈసారి టెండర్లలో సుమారుగా 10వేల వరకు దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా వ్యాపారస్తులను ఆకట్టుకునే విధానాలను కొత్త నోటిఫికేషన్‌లో రూపొందించారు.

- అక్టోబర్ 18వరకు గడువు... 23న లక్కీ డ్రా
- ఫీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంపు
- వరంగల్ అర్బన్, రూరల్‌లో గౌడ్స్‌కు 29, ఎస్సీలకు 16, ఎస్టీలకు 3 షాపుల కేటాయింపు

స్టేషన్‌ల వారీగా దరఖాస్తుల స్వీకరణ

రెండు జిల్లాల్లోని ఖిలావరంగల్, హనుమకొండ, వరంగల్ అర్బన్, కాజీపేట, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరించేందుకు స్టేషన్ల వారిగా ఈఎస్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసినట్లుగా ఆయా జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వెల్లడించారు. నోటిఫికేషన్‌లో ఉన్న ప్రతీ అంశాన్ని దరఖాస్తు వేసే క్రమంలో టెండర్‌దారుడికి వివరించేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాట్లు చేస్తామన్నారు. గతంలో నాలుగు వాయిదాల్లో కట్టే లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో కట్టేందుకు వెసులుబాటు కల్పించారు.

మద్యం షాపుల టెండర్లకు నేటి నుంచే దరఖాస్తుల స్వీకరణ

- జనగామ జిల్లా పరిధిలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో గతంలో 47మద్యం దుకాణాలు ఉండగా తాజాగా జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఒకటి చొప్పున పెరగడంతో వీటికి షాపుల సంఖ్య 50కి చేరింది. మద్యం దుకాణాల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్‌ను ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా జిల్లాలోని 47 దుకాణాల్లో గౌడలకు 13, ఎస్సీలకు 5, ఎస్టీలకు ఒక షాపు లెక్కన మొత్తంగా 19 షాపులు రిజర్వ్ కానున్నాయి. మిగతా 31 మద్యం దుకాణాలు ఓపెన్ కేటగిరీ కింద ఎంపిక చేశారు.
- మహబూబాబాద్ జిల్లాలోని 18 మండలాల పరిధిలో గతంలో 59 మద్యం దుకాణాలు ఉండగా, ప్రస్తుతం కేసముద్రంలో ఒకటి, తొర్రూరులో మరొకటి చొప్పున పెరగడంతో షాపుల సంఖ్య 61కి చేరింది. గౌడ కులస్తులకు 13, ఎస్సీలకు 05, ఎస్టీలకు (నాన్ ఏజెన్సీ) 01, ఎస్టీలకు (ఏజెన్సీ)లో 11, జనరల్‌కు 31 షాపులు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలిపారు.
- జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో 2023-25 మద్యం పాలసీ కింద 59 దుకాణాలు ఏర్పాటు అయ్యాయి. వీటిలో భూపాలపల్లి జిల్లాలో 30, ములుగు జిల్లాలో 29 ఉన్నాయి. ములుగు జిల్లా వేరైనప్పటికీ ఎక్సైజ్ శాఖ మాత్రం ఒక్కటిగానే పరిగణిస్తోంది. భూపాలపల్లి జిల్లా నుంచి ములుగు జిల్లాకు సంబంధించి ఎక్సైజ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

ఎడతెగని వానలు

- ములుగు జిల్లాలో కుంభవృష్టి
- రానున్న మూడు రోజులూ ఇదే పరిస్థితి



కమలాపురం ఇంటెక్‌వెల్ వద్ద నెమ్మదిగా పెరుగుతున్న గోదావరి వరద

హనుమకొండ, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లాలో 24 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గత రాత్రి సుమారు అరగంట పాటు భారీ వర్షం కురియగా ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా ముసురు పడుతూనే ఉంది. జిల్లాలో సరాసరి 34 మి.మీ. వర్ష పాత నమోదైంది. ములుగు జిల్లా ఏటూరునాగారంలో భారీ వర్షం పడింది. 112 మి.మీ. వర్షపాతం రికార్డయింది. వరంగల్ జిల్లాలో తేలికపాటి వర్షాలు కురిశాయి. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాయుగుండం ప్రభావంతో రానున్న రెండు మూడు రోజుల్లో ఉమ్మడి జిల్లాలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. జయశంకర్ భూపాపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది.

ఆరేళ్ల బాలుడి హత్య

- మెడకు ఉరి బిగించి చంపినట్లుగా ఆనవాళ్లు
- రెండు నెలల కిందట ఇదే బాలుడిపై కత్తితో హత్యాయత్నం
- నారాయణపురంలో కలకలం



మనీష్ కుమార్ (ఫైల్)

కేసముద్రం, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి) : రెండు నెలల క్రితం హత్యాయత్నానికి గురైన ఓ బాలుడు, తాజాగా గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హత్యకు గురయ్యాడు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. తమ ఇంట్లోనే పందుల మనీష్‌కుమార్(6) హత్యకు గురయ్యాడు. ఎస్‌ఐ మురళీధర్‌రాజ్, బాధితులు, గ్రామస్థులు తెలిపిన ప్రకారం.. నారాయణపురం గ్రామానికి చెందిన పందుల ఉపేందర్-శిరీష దంపతులకు ముగ్గురు కుమారులు సంతానం. చిన్నకుమారుడు నిహాల్ పదినెలల క్రితం సంపులో పడి మృతి చెందాడు. రెండో కుమారుడు మోక్షిత్ ఉన్నాడు. ఆరేళ్ల పెద్దకుమారుడు మనీష్‌కుమార్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం మనీష్ కుమార్‌కు జ్వరం ఉందని ఇంట్లో పడుకోబెట్టి తల్లి బతుకమ్మ వద్దకు వెళ్లింది. రాత్రి 8 గంటల ప్రాంతంలో బాలుని తాత, నానమ్మ ఇంటికి వచ్చి బాబును లేపేందుకు ప్రయత్నించగా.. చలనం లేకుండా పడి ఉన్నాడు. దీంతో ఇరుగురుపొరుగు వారి సహాయంతో స్థానిక ఆర్ఎంపీ వద్దకు తీసుకువెళ్లగా మృతి చెందినట్లు చెప్పా డు. అక్కడి నుంచి బాబు మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు. రాత్రి తండ్రి ఉపేందర్ బాలుడి మెడపై ఉరివేసినట్లుగా గాట్లు ఉండడం గమనించి, వెంటనే తన సోదరుడికి తెలుపగా ఆయన పోలీసులకు సమాచారం అందించారు. ఉదయం మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్‌ఐ మురళీధర్‌రాజ్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బాలుని నానమ్మ మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మిస్టరీగా మారిన హత్య, హత్యాయత్నం..

ఇదిలా ఉండగా గత జూలై 30న రాత్రి ఇదే బాలునిపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డారు. ఆ కేసు మిస్టరీ తేలకముందే తాజాగా హత్యకు గురి కావడం కలకలం రేపుతోంది. ఆ కేసును పోలీసులు ఛేదించి ఉంటే ఈ రోజు ఇలా జరిగి ఉండేదని కాదని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబానికి ఎవరితో శతృత్వం లేదని బాధితులు చెబుతుండడంతో అనేక అనుమానాలకు తావిస్తోంది. ఎవరు, ఏ ఉద్దేశంతో బాలున్ని హత్య చేశారనేది మిస్టరీగా మారింది.

మార్కెట్‌కు వరుస సెలవులు

వరంగల్‌సిటీ, సెప్టెంబరు 25 :(ఆంధ్రజ్యోతి) : ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు తొమ్మిది రోజులపాటు సెలవులు ప్రకటించినట్లు ఆ మార్కెట్ కమిటీ కార్యదర్శి గుగులోతు రెడ్యా తెలిపారు. రేపు శనివారం వారంత యార్డు బంద్, ఆదివారం సాధారణ సెలవు, సోమవారం చాంబర్ వారి కోరిక మేరకు, మంగళవారం దుర్గాష్టామి వేడుకలు, బుధవారం మహానవమి, గురువారం విజయదశమి, గాంధీ జయంతి వేడుకలు, శుక్రవారం విజయదశమి ప్రభుత్వ సెలవు ఉంటుందన్నారు. శనివారం వారంతపు సెలవు. తిరిగి సోమవారం మార్కెట్లో యథావిధిగా క్రయ విక్రయాలు జరుగుతాయని కార్యదర్శి తెలిపారు. ఈ విషయాన్ని గమనించి రైతులు, కార్మికులు వ్యాపారులు మార్కెట్ కమిటీకి సహకరించాలని కార్యదర్శి కోరారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం అందజేయాలని అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయకులు కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం పెద్దారపు రమేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు సాగు చేసిన పంటలకు అనుగుణంగా ఎరువులు, రుణాలు, విత్తనాలు సమకూర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా కొరత, అధిక వర్షాలతో రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిని దిగుబడి రాని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దీంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం సమర్పించారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎఫ్ నాయకులు

సీపీఐ జాతీయ సమితి సభ్యుడిగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

చండీగఢ్‌లో జరిగిన జాతీయ మహాసభలో 3వ సారి ఎన్నిక



హనుమకొండ కలెక్టరేట్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి సభ్యుడిగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు చండీగఢ్‌లో జరుగుతున్న 25వ సీపీఐ జాతీయ మహాసభలలో శ్రీనివాసరావు గురువారం 3వసారి ఏకగ్రీవంగా జాతీయ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. శ్రీనివాసరావు ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నిర్మాణ బాధ్యులుగా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పని చేస్తున్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కాగా, 3వ సారి సీపీఐ పార్టీ జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నికైన శ్రీనివాసరావును ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

ఉర్సు గుట్ట భూముల కబ్జాకు యత్నం

కరీమాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఉర్సు గుట్టను ఆనుకొని ఉన్న సుమారు ఒక ఎకరం స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు, దీనికి సంబంధించి గుట్టను ఆనుకొని ఉన్న స్థలంలో జేసీబీ సహాయంతో ప్రహరీ నిర్మాణాల కోసం గుంతలు తీసే వీడియోలు గురువారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. కాగా ఈ స్థలం తమకు చెందినదే అంటూ ప్రైవేటు వ్యక్తులు చెప్పడం, తమ వద్ద అన్ని రకాల పత్రాలు ఉన్నట్లు సదరు ప్రైవేటు వ్యక్తులు ఈ ప్రాంతంలో పనులు జరిపిస్తుండడంతో గుట్ట ప్రాంతంలో జేసీబీతో తవ్వకాలు జరుపుతున్న విషయం తెలుసుకున్న ఖిలావరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి తవ్వకం పనులు ఆపివేయాలని, ఈ భూములపై విచారణ చేపట్టి స్పష్టమైన ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి పనులు చేయరాదని హెచ్చరించారు.

మద్యం మత్తులో యువకుడి వీరంగం

వృద్ధుడిపై దాడికి యత్నం.. ఇంతేజార్‌గంజ్ పోలీసుల దర్యాప్తు

వరంగల్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వరంగల్ ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేశాయిపేటలో గల లక్ష్మీటౌన్‌షిప్ ప్రాంతంలో యువకుడు మద్యం తాగి వృద్ధ దంపతుల ఇంటిపై దాడి చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఇంతేజార్‌గంజ్ సీఐ మహ్మద్ అబ్దుల్ షూకూర్ తెలిపిన వివరాల ప్రకారం.. దామెర మండలం మలకపేటకు చెందిన కొడకండ్ల రామచంద్రమూర్తి(75) అనే వృద్ధుడు వ్యవసాయం, చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ఇతడికి భార్యతో పాటు ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇతడి కుమారులు, కూతుళ్లకు వివాహాలు జరిగి వేరుగా జీవిస్తున్నారు. రామచంద్రమూర్తి 2012లో వరంగల్ దేశాయిపేటలోని లక్ష్మీటౌన్‌షిప్‌లో ఇల్లు కొనుక్కొని కిరాణం షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తూ కాలనీ ప్రెసిడెంట్‌గా కూడా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో రామచంద్రమూర్తి కిరాణం షాపుజూకు వరంగల్ ఎస్‌వీఆర్ నగర్‌కు చెందిన కందుకూరి హరి(24) అనే యువకుడు తరచూ వచ్చి బియ్యం, తదితర సామాన్లు తీసుకెళ్లేవాడు. రాత్రివేళల్లో లక్ష్మీటౌన్‌షిప్‌లో కొందరు యువకులు మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్నారని, ఈ విషయంపై కాలనీవాసులతో కాలనీ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న రామచంద్రమూర్తి ప్రశ్నించినట్లు సీఐ తెలిపారు. వృద్ధుడు అని కూడా చూడకుండా బుధవారం సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో రామచంద్రమూర్తి ఇంటి ఆవరణలోకి నిందితుడు హరి అక్రమంగా ప్రవేశించి అకారణంగా రామచంద్రమూర్తిపై పెద్ద బండరాయితో దాడికి ప్రయత్నించాడు. వెంటనే రామచంద్రమూర్తి ఇంటి దర్వాజకు ఉన్న మెష్ డోర్‌ను అడ్డుపెట్టడంతో ప్రమాదం తప్పినట్లు సీఐ తెలిపారు. గురువారం రామచంద్రమూర్తి పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు సీఐ షూకూర్ తెలిపారు.

నిట్‌లో ధాతు పదార్థాలపై అంతర్జాతీయ సదస్సు

నాలుగు దేశాల నుంచి 100 మంది ప్రతినిధులు హాజరు

హనుమకొండ, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నిట్‌లో మినరల్, మెటల్, మెటీరియల్ ఇంజనీరింగ్ విభాగం (ఎంఎం) వజ్రోత్సవ వేడుల్లో భాగంగా మూడో అంతర్జాతీయ ఆధునాతన ధాతు పదార్థాల సదస్సు (ఐసీఏఎం-2025) గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సు 27వరకు మూడు రోజుల పాటు కొనసాగుతుంది. నాలుగు దేశాల నుంచి 100 మందికిపైగా నిపుణులు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు. వీరితోపాటు పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. ఆమెరికా యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఫ్లోరిడా ఎమెరిటస్ ప్రొఫెసర్ చల్లపల్లి సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. సీఎస్ఐఆర్ - సీజీసీఆర్ఐ డైరెక్టర్ అండ్ ఐఐఎస్‌పీ (బెంగుళూరు) ప్రొఫెసర్ బిక్రమ్‌జిత్ బాసు గౌరవాతిథిగా పాల్గొన్నారు. వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఎంఎం విభాగం అధిపతి ప్రొఫెసర్ అజయ్ కుమార్ పాండే, అలాగే సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ సీలం ఉమా మహేశ్వర్ రావు, ప్రొఫెసర్ గొలంల బ్రహ్మరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. ఎంఎం విభాగం వజ్రోత్సవం జరుగుతున్న నేపథ్యంలో ఈ సదస్సు జరుగుతన్నందువల్ల దీని ప్రాముఖ్యత పెరిగిందన్నారు. 60 ఏళ్లుగా విభాగం బోధన, పరిశోధన, పరిశ్రమరంగాల్లో ముందంజలో ఉందన్నారు. ఈ సందర్భంగా ఐసీఏఎం-5 స్మారక గ్రంథాన్ని ఆవిష్కరించారు.



URGENT WANTED

★ Security Gaurds 8 Hrs. Salary 14,000/-, 3 Female Members Computer Operators Office Duty, Salary 10,000/- Cell : 8498993504

AJW-243401

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు **రూ. 250/-** మాత్రమే. అదనపు లైనుకు **రూ. 45/-**

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677

వరంగల్
9949638376
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9949638376

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

లెగసీ వ్యర్థాలు వేగవంతంగా తొలగించాలి

వరంగల్ మేయర్ గుండు సుధారాణి ● ఏక్ దిన్ - ఏక్ గంటా - ఏక్ సాత్ కార్యక్రమం ● రోడ్లను శుభ్రం చేసిన మేయర్, కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగరంలోని పలు డివిజన్‌లలో లెగసీ వ్యర్థాల తొలగింపు వేగవంతంగా చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ములుగురోడ్డులోని కన్నెమూల గణపతి ఆలయ ప్రాంతంలో 'ఏక్ దిన్ - ఏక్ గంటా - ఏక్ సాత్' నినాదంతో మేయర్ సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్‌పాయ్‌తో కలిసి అక్కడి రోడ్లను శుభ్రం చేశారు. చెత్తను ఊడ్చి అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సచ్ఛతాహి కార్యక్రమం 2017 నుంచి కొనసాగుతుందని, ఏటా సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో క్రమం తప్పకుండా కొనసాగుతుందన్నారు. ఒక ప్రాంతంలో ఏడు రోజుల కంటే ఎక్కువకాలం పేరుకుపోయిన చెత్తను తొలగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. పారిశుధ్య, మలేరియా, డీఆర్‌సీసీ సిబ్బంది ఆరుమాసాలుగా పేరుకుపోయిన లెగసీ వ్యర్థాలను తొలగించారన్నారు. కమిషనర్ చహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. జీరో వేస్టేజ్‌లో భాగంగా నగరంలో సభలు, సమావేశాలు జరిగినప్పుడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడాలని అన్నారు. నగరంలోని పలు కాలనీల కమిటీలు, ప్రజల భాగస్వామ్యంతో నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



ములుగురోడ్డు ప్రాంతంలో రోడ్లను శుభ్రం చేస్తున్న మేయర్, కమిషనర్

గ్రీనరీ పనులపై దృష్టి సారించండి

నగరంలో పూర్తిస్థాయిలో గ్రీనరీపై దృష్టిసారించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం గ్రేటర్ మునిసిపల్ కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో వివిధ విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వరంగల్ నగరంలో కొనసాగుతున్న సెంట్రల్ మీడియం పనులు, పార్క్‌లు, గ్రినరీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు టెండర్లు, అగ్రిమెంట్లపై దృష్టి సారించి మిగిలిన పనులను పూర్తి చేయాలన్నారు. టెండర్లు పూర్తికాని పనులకు వెంటనే టెండర్లు కాల్‌ఫర్ చేయాలన్నారు. సెంట్రల్ మీడియన్‌లతో దెబ్బతిన్న ప్రాంతాలను పునరుద్ధరించి కొత్తగా గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చహత్ బాజ్‌పాయ్, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సీహెచ్‌వో పలాస రమేష్, ఇన్‌చార్జి ఎస్ఈ మహేందర్, హెచ్‌వో లక్ష్మారెడ్డి, ఈఈలు రవికుమార్, సంతోష్ బాబు, మాధవీలతలు పాల్గొన్నారు.

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- హామీల అమలులో సీఎం రేవంత్‌రెడ్డి విఫలం
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ విమర్శించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఈ నెల 28న బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆడపడుచులు గౌరవ మర్యాదలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపడుచులకు ప్రత్యేక బతుకమ్మ కానుకలను అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యాలయంలో 28న బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి, మాజీ విప్ గొంగిడి సునిత, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ హాజరుకానున్నట్లు వినయ్ భాస్కర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మహిళలు బతుకమ్మలతో తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు, డాక్టర్ హరిరమాదేవి, జ్యోతియాదవ్, విజయ, లత, సరస్వతి, మణి, హైమావతి, పూర్ణిమ, శ్వేత, అంజలిదేవి, శ్రీలత, రమ, విజయలక్ష్మి, అరుంధతి, స్నేహలత, పావని తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ, దసరా తేదీల ఖరారు

కరీమాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణ తేదీలను ఉర్సు, కరీమాబాద్ రంగలీలా మైదానం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రకటించారు. గురువారం కరీమాబాద్‌లోని ఆదర్శ ట్రస్ట్ భవనంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవ తేదీలను ప్రకటించారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30వ తేదీ మంగళవారం(జయవారం), అదే విధంగా విజయదశమి(దసరా) రావణ వధ అక్టోబరు 2వ తేదీ గురువారం రోజున నిర్వహించబడునని ప్రకటించారు. ఈ తేదీల్లో ప్రజలు సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండా వెంకన్న గౌడ్, వెలిదె శివమూర్తి, కోటేశ్వర్ పాల్గొన్నారు.

10మంది ఏఎస్సైలకు ఎస్‌ఐలుగా పదోన్నతి

వరంగల్ క్రైం, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జోన్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఏఎస్‌ఐలుగా పనిచేస్తున్న 10మందికి ఎస్‌ఐలుగా పదోన్నతి కల్పిస్తూ భద్రాద్రి జోన్ ఇన్‌చార్జి డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందినవారిలో ఎం.సాంబారెడ్డి, పి.జయపాల్, పి.లక్ష్మారెడ్డి, డి.వెంకటేశ్వర్లు, ఎం.సాంబయ్య, కె.వెంకన్న, డి.సమ్మిరెడ్డి, ఎం.లక్ష్మీనారాయణ, పి.శ్రీనివాసరాజు, ఎస్.సదయ్య ఉండగా, వీరిలో డి.వెంకటేశ్వర్లు, కె.వెంకన్న, డి.సమ్మిరెడ్డి, ఎం.లక్ష్మీనారాయణ, ఎస్.సదయ్యను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించగా, మిగతావారిని వరంగల్ పోలీస్‌కమిషనరేట్‌కు అలాట్ చేశారు.

దసరా పండుగకు ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీడ్రా

హనుమకొండ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎం.డి. వీసీ సజ్జనార్ ఆదేశాలతో వరంగల్ రీజినల్ పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీ డ్రా బహుమతులు ఇవ్వనున్నట్లు వరంగల్ ఆర్ఎం డి.విజయభాను గురువారం ప్రకటనలో తెలిపారు. సెమీడీలక్స్, మెట్రోడీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ, అన్ని ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 6 వరకు ప్రయాణికులు తమ టికెట్ వెనుక పేరు, చిరునామా రాసి బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాఫ్ బాక్స్‌ల్లో వేసుకోవాలని తెలిపారు. హనుమకొండ, వరంగల్, ములుగు, ఏటూరునాగారం, నర్సంపేట, మహబూబాబాద్, తొర్రూరు, జనగామ, పరకాల, భూపాలపల్లి, ఉప్పల్ బస్టాండ్లలో డ్రాఫ్ బాక్స్‌లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ సెంటర్ నుంచి ముగ్గురుని విజేతలుగా ఎంపిక చేసి అక్టోబరు 8న అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఆర్ఎం ప్రకనటలో పేర్కొన్నారు.

రైల్వే సీసీఎస్ సభ్యులకు ఇన్సూరెన్స్ రూ.10లక్షలు

దక్షిణ మధ్య రైల్వే సీసీఎస్ అధ్యక్షుడు చిలుకు స్వామి

కాజీపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.5లక్షల నుంచి రూ.10లక్షలు పెంచనున్నామని, వీరికి లోన్ విధానంలో రూ.20లక్షలు ఇచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడు చిలుకు స్వామి అన్నారు. కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్‌లో గురువారం నామినేటెడ్ డైరెక్టర్ దేవులపల్లి రాఘవేందర్ అధ్యక్షతన రైల్వే 11 నియోజక వర్గ డెలిగేట్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చిలుకు స్వామి మాట్లాడారు. సొసైటీలో 2900 మంది సభ్యులున్నారని, వీరి సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ పనులు చేస్తుందని చెప్పారు. ఈ నెల 26న సికింద్రాబాద్‌లో జరిగే బోర్డు డైరెక్టర్‌ల సమావేశంలో మరిన్ని కొత్త పథకాలు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. సొసైటీలో నాన్ రికవరీ కేసులపై లీగల్ నోటీసులు పంపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సభ్యులకు అన్ని లోన్‌లకు ఒకే అప్లికేషన్ విధానమైన ఫారాలు రూపొందిస్తున్నామన్నామని తెలిపారు. సభ్యులు మరణిస్తే దహన సంస్కారాల ఖర్చులకోసం రూ.10వేల నుంచి 15వేలకు పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీసీఎస్ డైరెక్టర్‌లు దాడబోయిన శ్రీనివాస్ యాదవ్, దేవులపల్లి రాఘవేందర్, స్వామి, మాజీ డైరెక్టర్ పాక వేదప్రకాశ్, డెలిగేట్స్ శ్రీనివాస్, రాజేందర్, జి.రాజు, సునీల్, జి.నాగరాజు, నల్ల రమేశ్, ఎల్.కె. యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిలుకు స్వామి

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న వారితో మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. భీమదేవరపల్లికి చెందిన మార్పాటి సుధ-అశోక్‌రెడ్డి దంపతులు, మార్పాటి శృతి-జలందర్‌రెడ్డి దంపతులు ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోగా మంత్రి పొన్నం గృహ ప్రవేశం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక ఇల్లు కూడా అందించలేదన్నారు. ఆరు నెలల నుంచి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో వాటిని పూర్తి చేసుకుంటున్నారన్నారు. పూర్తయిన ఇండ్లకు వెంటనే బిల్లులు మంజూరు చేస్తున్నామన్నారు. ఇండ్లు పూర్తి చేసుకున్న వారికి ఎలాంటి నిధుల కొరత లేదన్నారు. పేదల కళ్లలో సంతోషాలు కనబడుతున్నాయన్నారు. అర్హులైన వారికి విడుతల వారిగా అందజేస్తామన్నారు.

అనంతరం ముల్కనూర్‌లో 69మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్న 24 గంటల్లో ప్రతిపాదనలు పంపించి మంజూరు చేస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అంతకు ముందు కొత్తపల్లి గ్రామంలోని జాతీయ రహదారిలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రాథోడ్, ట్రాన్స్‌కో డీఈ సొమ్యానాయక్, ఎంపీడీవో వీరేశం, తహసీల్దార్ రాజేష్, ఏఈ లక్ష్మణ్ నాయక్, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా, మాజీ ఎంపీపీ అశోక్‌ముఖర్జీ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చిట్టంపల్లి అయిలయ్య, స్రవంతి, కొల్గూరి రాజు, ఆదరి రవీందర్, మడిపల్లి సదానందం, శ్రీనివాస్‌రెడ్డి, డబ్బా శంకర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అలంకరణలో భద్రకాళి

హంస, సూర్యప్రభ వాహనంపై ఊరేగిన ఉత్సవమూర్తి ● నాలుగో రోజుకు చేరిన నవరాత్రోత్సవాలు



వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) :చారిత్రక వరంగల్ నగరంలోని చరిత్ర ప్రసిద్ధి గాంచిన పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న భద్రకాళి దేవస్థానంలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్య పూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభం కాగా ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు నేతృత్వంలో అర్చక బృందం అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనానికి ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటలకు ఉత్సవమూర్తిని సూర్యప్రభ వాహనంపై ఊరేగించారు. సాయంత్రం హంస వాహనంపై ఊరేగించారు. మహాలక్ష్మి అమ్మవారిని ఆరాధించిన భక్తులకు అసుర శక్తుల నుంచి భక్తులను కాపాడి సకల సౌభాగ్యాలు అనుగ్రహిస్తుందని భద్రకాళి శేషు తెలిపారు. ఆలయానికి అభివృద్ధి కార్యక్రమాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించిన కుందూరు వినయ్ నారాయణరెడ్డి దంపతులకు అమ్మవారి దర్శనంతో పాటు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నా భక్తులు లెక్కచేయకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయానికి పోటెత్తారు. భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ప్రసాద వితరణ, మధ్యాహ్నం, రాత్రి వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు భద్రకాళి శేషు, ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్‌రెడ్డి , ఓరుగంటి పూర్ణచందర్, ఆలయ సిబ్బంది కూచన హరినాథ్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లు చేయాలంటే లంచం తప్పదన్నాడు..

ఏసీబీ వలలో ఔట్ సోర్సింగ్ సైట్ ఇంజనీర్

వరంగల్ క్రైం, సెప్టెంబరు9 25 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా కొడకండ్ల ప్రభుత్వ పాఠశాలలో సైన్స్‌ల్యాబ్ నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ నుంచి రూ.8వేలు లంచం తీసుకుంటుండగా జనగామ సబ్‌డివిజన్‌కు చెందిన సైట్ ఇంజనీర్(ఔట్ సోర్సింగ్) సామల రమేష్‌ను ఏసీబీ అధికారులు గురువారం హనుమకొండలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య కథనం ప్రకారం.. పీఎంశ్రీ స్కీంలో భాగంగా కొడకండ్ల జడ్పీహెచ్ఎస్‌లో సైన్స్‌ల్యాబ్ కోసం 2023-24లో రూ.13.5లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిర్మాణ పనులను కొడకండ్లకు చెందిన ఓ వ్యక్తి చేజిక్కించుకుని గత మార్చిలో పూర్తి చేశాడు. ఈ క్రమంలో తుది బిల్లును ప్రాసెస్ చేయడానికి సైట్ ఇంజనీర్ రూ.18వేలు లంచం అడిగాడు. దీంతో కాంట్రాక్టరు తొలుత రూ.10వేలను ఫోన్‌పే చేశాడు. మిగతా రూ.8వేలు కూడా కావాలని ఇంజనీర్ ఒత్తిడి చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో గురువారం హనుమకొండ డీఈఓ కార్యాలయం పైఅంతస్తులో ఉన్న రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఈడబ్ల్యూఐడీసీ) కార్యాలయంలో రూ.8వేలు తీసుకుంటుండగా సైట్ ఇంజనీర్ రమేష్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసి హనుమకొండలోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచామని డీఎస్పీ తెలిపారు.

తమ్ముడు ఐఏఎస్.. అన్న మునిసిపల్ కమిషనర్..

● గ్రూప్-1లో 332 ర్యాంకు సాధించిన కొయ్యడ ఉదయ్‌కుమార్



రఘునాథపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ఉదయ్‌కుమార్ గ్రూప్-1 ఫలితాల్లో 332 ర్యాంకు సాధించి గ్రేడ్-2 మునిసిపల్ కమిషనర్‌గా ఎంపికయ్యారు. ప్రభాకర్-లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు కాగా, చిన్నకుమారుడు ప్రణయ్‌కుమార్ గత ఏడాది సివిల్స్‌లో 554వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం నారాయణఖేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. తమ్ముడి స్ఫూర్తితో ఉదయ్ కూడా పట్టువదలకుండా శ్రమించి గ్రూప్-1 విజేతగా నిలిచారు. ఉదయ్ మొన్నటి వరకు సింగరేణి పర్సనల్ మేనేజర్‌గా పనిచేశారు. ఉదయ్ తండ్రి గతంలో ఓ ప్రైవేట్ స్కూల్‌ను నిర్వహించారు. తల్లి గృహిణిగా ఉన్నారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ఉన్నతాధికారులుగా ఎంపిక కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

డిప్యూటీ కలెక్టర్‌గా రోహిత్



భీమదేవరపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భీమదేవరపల్లికి చెందిన తౌటం రోహిత్ నేత గ్రూప్-1లో 515 మార్కులతో 13వ ర్యాంకు సాధించాడు. తండ్రి తౌటం సురేందర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తుండగా, రాధిక గృహిణిగా ఉన్నారు. రోహిత్ 8వ తరగతి నుంచి పదో తరగతి వరకు గోదావరిఖనిలో చదువుకున్నాడు. ఇంటర్మీడియట్, బీటెక్ హైదరా బాద్‌లో పూర్తి చేశాడు. ఒక సంవత్సరం పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసిన రోహిత్.. రెండుసార్లు సివిల్స్ పరీక్షలు రాశాడు. కలెక్టర్ కావాలనే లక్ష్యంతో సివిల్స్ రాసి ర్యాంకు వచ్చినా మెయిన్స్‌కు చేరుకోలేక పోయాడు. గ్రూప్-1 మొదటి ప్రయత్నంలోనే 13వ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌కు ఎంపికయ్యాడు. రోహిత్ సోదరి బీటెక్ పూర్తిచేసి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు.

డీఎస్పీగా ప్రవీణ్‌కుమార్



ఏటూరునాగారం రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఏటూరునాగారానికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ కుమార్‌కు గ్రూప్-1లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(డీఎస్పీ)గా ఎంపికయ్యారు. ప్రవీణ్ 105వ ర్యాంక్ సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రవీణ్ డీఎస్పీగా ఎంపిక కావడంపట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ప్రవీణ్ నానమ్మ సంరక్షణలో ఉన్నాడు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఉంటూ పీజీ పూర్తి చేశాడు. హైదరాబాద్‌లోనే ఓ కోచింగ్ సెంటర్‌లో గ్రూప్-1 శిక్షణ పొందాడు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రవీణ్ పేదరికంలోనూ ఉన్నత చదువులు చదివి గ్రూపు-1లో మెరిశాడు. యూపీఎస్సీ మెయిన్ పరీక్షలు కూడా రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాడు.

జూనియర్ లెక్చరర్ టూ డిప్యూటీ కలెక్టర్

● గ్రూప్-1లో 38వ ర్యాంకు సాధించిన బానోతు వనజ
● చదువుకు పేదరికం అడ్డంకి కాదని నిరూపించిన ధీర



బానోతు వనజ

గిర్మాజీపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): 'సాధన చేస్తే సాధ్యం కానిది ఏమీ ఉండదు.. నాలుగేళ్లుగా సివిల్స్, గ్రూప్స్ ప్రిపేరవుతున్నా.. మెయిన్స్ రాశాను.. గ్రూప్స్‌పై ఫోకస్ పెట్టడంతో 38వ ర్యాంకు సాధించా.. డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు ఎంపికయ్యా..' అని గ్రూప్-1 విజేత బానోతు వనజ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గత మార్చిలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన వనజ ప్రస్తుతం నగరంలోని కృష్ణకాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో సివిక్స్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత ఏడాది నిర్వహించిన గ్రూపు-1 పరీక్షల్లో వనజ 504.45 మార్కులతో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సంతోషాన్ని విజయాన్ని గురువారం 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

సివిల్స్ సాధించడమే లక్ష్యం..

'వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను సివిల్స్ సాధించాలనే లక్ష్యంగా పెట్టుకున్నాను. గ్రూపు-1 పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకుతో డిప్యూటీ కలెక్టర్ పోస్టు సాధించడం చాలా సంతోషంగా ఉంది. టార్గెట్ ఐఏఎస్ సాధిస్తాననే నమ్మకం వచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో పీజీ చేస్తున్నప్పటి నుంచి సివిల్స్ లక్ష్యంగా కార్యాచరణ మొదలు పెట్టా. సివిల్స్ కోసం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ ప్రభుత్వ ఎస్టీ స్టడీ సర్కిల్‌లో కోచింగ్ తీసుకున్నాను. సివిల్స్ మెయిన్స్ రాసినప్పటికీ ఫోకస్ అంతా గ్రూప్-1పై పెట్టాను. తన మొదటి విజయం ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ పోస్టు, రెండో విజయం గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్, మూడో విజయం సివిల్స్ ఐఏఎస్ వస్తుంది..' అని వనజ ధీమాగా చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ ఎస్టీ స్టడీ సర్కిల్‌లో తనతో పాటుగా 30 మంది గ్రూప్-1లో విజయం సాధించారని, తామంతా పేద, వ్యవసాయ కుటుంబానికి చెందిన వారమేనని తెలిపారు.



వనజను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శరద్వతి, సహచర లెక్చరర్లు

కాగా, వనజను కృష్ణకాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శరద్వతి, కళాశాల స్టాఫ్ సెక్రటరీ మాడుగుల శ్రీనివాసవర్మ, అధ్యాపకులు ప్రిన్సిపాల్ చాంబర్‌లో గురువారం సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వనమాల, ప్రవళిక, లెక్చరర్లు హరికృష్ణ, రమణారెడ్డి, కరుణశ్రీ, హేమలత, నజియా సుల్తానా, ఉమాదేవి, సంగీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ స్కూల్ నుంచి డిప్యూటీ కలెక్టర్‌గా..

మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం లింగపురం గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు బానోతు దశరథ్ నాయక్-లలిత దంపతులకు ముగ్గురు అమ్మాయిలు. ఇందులో మొదటి అమ్మాయి చంద్రకళ ప్రభుత్వ టీచర్, రెండో అమ్మాయి రోజా గృహిణి, మూడో అమ్మాయి వనజ డిప్యూటీ కలెక్టర్. వనజ 10వ తరగతి వరకు దండేపల్లి జిల్లా పరిషత్ స్కూల్‌లో, ఇంటర్ కరీంనగర్‌లో, డిగ్రీ కాకతీయ యూనివర్సిటీ దూర విద్యలో, ఎంఏ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో పూర్తిచేశారు.

ఎంపీడీవోగా కూస రవికుమార్

● గ్రూప్-1లో 104వ ర్యాంకు
● స్వస్థలం కొత్తగూడ మండలం ఎదుళ్లపల్లి





తల్లిదండ్రులు, భార్యతో కూస రవికుమార్

కొత్తగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం విడుదల చేసిన గ్రూపు-1 ఫలితాల్లో కొత్తగూడ మండలం ఎదుళ్లపల్లి గ్రామానికి చెందిన కూస రవికుమార్ ఎంపీడీవోగా ఎంపికయ్యారు. ఆయన 104వ ర్యాంకును సాధించాడు. ఎదుళ్లపల్లి గ్రామానికి చెందిన కూస కొమురయ్య-రమ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు సంతానం. వీరిది వ్యవసాయ కుటుంబం. రవికుమార్ 10వ తరగతి వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఇంటర్ కొత్తగూడ జూనియర్ కళాశాలలో, వరంగల్‌లోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఎఫ్‌సీఐలో గ్రేడ్-3 ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఈ ఉద్యోగం చేస్తూనే గత ఐదేళ్లుగా గ్రూప్-1కు సన్నద్ధమై విజయం సాధించారు.

ఆర్డీవోగా తేజస్విని రెడ్డి

● గ్రూప్-1 ఫలితాల్లో 4వ ర్యాంకు
● స్వస్థలం మాందారిపేట



వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 ర్యాంకుల్లో హనుమకొండ జిల్లా వాసి జిన్నా తేజస్విని రెడ్డి 4వ ర్యాంకు సాధించి ఆర్డీవో ఉద్యోగానికి ఎంపికయ్యారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన జిన్నా విజయ్‌పాల్‌రెడ్డి - హేమలత దంపతుల కూతురు తేజస్వినిరెడ్డి 532.5 మార్కులు పొంది రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించి ఆర్డీవోగా ఎంపికయ్యారు. తేజస్వినిరెడ్డి 2019లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో అర్హత సాధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో పంచాయతీ అధికారిగా పనిచేశారు.

డీఎస్పీగా ఎంపికైన పంక్చర్ షాప్ యజమాని కూతురు



ములుగుటౌన్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన అల్లెపు మౌనిక 315వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికైంది. అల్లెపు సమ్మయ్య, సరోజన పెద్ద కూతురు మౌనిక. తండ్రి సమ్మయ్య స్థానికంగా టైర్ పంక్చర్ షాప్‌ను నిర్వహిస్తూ భార్య ఇద్దరు కూతుళ్లను పోషించుకుంటున్నాడు. తల్లి సరోజన వ్యవసాయ కూలీ. మౌనిక 2020లో హైదరాబాద్‌లో డిగ్రీ (బీఏ ఈపీపీ) పూర్తి చేసింది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా ఇంటి వద్దే ఉంటూ గ్రూప్-1కు ప్రిపేరైంది. బీసీ-ఏ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మౌనిక 2024లో పరీక్ష రాసి రాష్ట్రంలో 315వ ర్యాంకు సాధించింది.

ఎంపీడీవోగా బొక్క సుధీర్



భీమదేవరపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన బొక్క సుధీర్ గ్రూప్-1 పరీక్షల్లో ఎంపీడీవో ఉద్యోగం సాధించాడు. ధర్మారం గ్రామానికి చెందిన బొక్క సుధాకర్-జయ దంపతులకు సుధీర్, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కూతుళ్లకు వివాహం జరిగింది. సుధీర్ పదోతరగతి వరకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుకున్నాడు. ఇంటర్మీడియట్, బీటెక్ హనుమకొండ పూర్తి చేశాడు. 2023 నుంచి సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. గ్రూప్-1 పరీక్షల్లో సుధీర్‌కు 437.5మార్కులు రాగా, 993వ ర్యాంకు వచ్చింది. సుధీర్‌కు ఎంపీడీవో ఉద్యోగం వచ్చింది.



దసరా పండుగ ఆఫర్‌పై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న అప్పల్‌రావుపేట గ్రామస్థులు

వంద కొట్టు.. పోతు పట్టు..

● అప్పల్‌రావుపేటలో దసరా పండుగ ఆఫర్

నెక్కొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో దసరా పండుగ అంటేనే సుక్కా ముక్కతో బే ప్రారంభమవుతుందని నానుడి. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట గ్రామంలోని కొందరు వ్యక్తులు దసరా పండుగ ఆఫర్‌అంటూ.. వంద కొట్టు.. పోతును పట్టు.. అంటూ లక్కీ డ్రా కూపన్లు విక్రయిస్తున్నారు. వంద రూపాయలతో కూపన్ కొంటే లక్కీ డ్రాలో మొదటి బహుమతి మేకపోతు, రెండవ బహుమతి మద్యం బాటిళ్లు, కన్సోలేషన్ బహుమతులుగా కోడిపుంజు, చేపలు, తాటికల్లు, శీతల పానియాలతో పాటు తదితర 30 రకాల బహుమతులు ఉంటాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. లక్కీ డ్రా అక్టోబరు ఒకటిన ఉంటుందని ప్రచారం జరుగుతోంది.



అన్నారం షరీఫ్‌లో అంబేద్కర్ సెంటర్‌లో విగ్నేష్ నాయక్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

వంద కొట్టు.. యాటను పట్టు..!

● దసరా పండుగకు బంపర్ ఆఫర్లు
● అన్నారం తండా యువకుడి వినూత్న ఆలోచన

పర్వతగిరి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ తండాకుచెందిన భూక్యా విగ్నేష్ నాయక్ దసరా పండుగ సందర్భంగా వినూత్న స్కీంకు శ్రీకారం చుట్టాడు. పండుగ ప్రత్యేతను అందరూ గుర్తుంచుకునేలా చేయాలని భావించిరూ. 100 కూపన్ ఆధారంగా లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు ప్రకటించాడు. ఈ స్కీంలో ఎవరైనా ఎన్ని కూపన్లు కావాలన్నా కొనుగోలు చేయొచ్చని తెలిపాడు. దసరా రోజున ప్రజల సమక్షంలోనే లక్కీ డ్రా నిర్వహిస్తానని తెలిపాడు.

బహుమతులు ఇవే..

లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి యాటపోతు, రెండో బహుమతి రెండు బ్లెండర్స్ ఫుల్ బాటిల్లు, మూడో బహుమతి పెట్టె బీర్లు, నాలుగో బహుమతి రెండు చీరలు, ఐదో బహుమతి రెండు నాటుకోడి పుంజులు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశాడు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ఈ స్కీంలో చేరడానికి ప్రజలు ముందుకు రావాలని కోరుతున్నాడు.

దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్
» కేయూలో నెలవారీ నేర సమీక్షా సమావేశం



నేర సమీక్షలో మాట్లాడుతున్న కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్

వరంగల్ క్రైం, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చోరీ సొత్తును వేగంగా రికవరీ చేయాలని అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశించారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ ప్రాంగణంలో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులపై సమీక్ష చేయడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. చోరీలకు పాల్పడిన నిందితులు దేశంలో ఎక్కడ ఉన్నా పట్టుకునే విధంగా ప్రణాళిక రూపొందించి చోరీ సొత్తును వేగంగా బాధితులకు అందించినప్పుడే పోలీసులపై ప్రజలకు గౌరవం ఉంటుందన్నారు. వివిధ కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో పోలీసులు అలసత్వం వహించొద్దని, నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. నిందితులకు కచ్చితంగా శిక్ష పడేలా పోలీసుల దర్యాప్తు ఉండాలన్నారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులను ట్రాఫిక్ పోలీసులతోపాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. పోలీస్ స్టేషన్‌లలో ఆహ్లాదకర వాతావరణం కోసం మొక్కల పెంపకంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దీనికోసం వారంలో ఒకరోజు శ్రమదానం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, వరంగల్, జనగామ ఏఎస్పీలు శుభం, చేతన్ నితిన్, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి పాల్గొన్నారు.

నిట్‌కు రెండో క్యాంపస్ అవసరం


● మరో 150 ఎకరాల స్థలం కేటాయించాలి
● ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి డైరెక్టర్ సుబుధి లేఖ
● ధర్మసాగర్, మడికొండ, జనగామ ప్రాంతాలను పరిశీలించాలని వినతి

హనుమకొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ నిట్‌కు అనుబంధంగా రెండో క్యాంపస్ ఏర్పాటు చేయడానికి 150 ఎకరాల స్థలం ఇప్పించాలని కోరుతూ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి గురువారం లేఖ రాసారు. నిట్ కార్యకలాపాలను విస్తరించడానికి వీలుగా నిట్‌కు దగ్గర్లోని ధర్మసాగర్, మడికొండ లేదా జనగామ జిల్లా సమీపంలో స్థలాన్ని కేటాయించాలని డైరెక్టర్ ఆ లేఖలో కోరారు. ప్రస్తుతం, దేశ, విదేశాలకు చెందిన 8వేల మంది విద్యార్థులు ప్రస్తుతం నిట్‌లో విద్యనభ్యసిస్తున్నారని, నూతన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రానున్న రోజుల్లో వీరి సంఖ్య 10వేలకు పెరగవచ్చునని తెలిపారు. 240 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థలం నిట్‌లో వివిధ శాఖల భవనాల నిర్మాణం, పరిశోధనాలయాల ఏర్పాటు ఇతరత్రా కట్టడాలతో పూర్తిగా నిండిపోయిందని, భవిష్యత్తులో చేపట్టబోయే విద్య, పరిశోధన కార్యకలాపాలకు అవసరమైన భవనాల నిర్మాణానికి స్థలం సరిపోక ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. రూర్కీ ఎన్ఐటీ మాదిరిగా అదనపు క్యాంపస్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

వరంగల్ నిట్ భవిష్యత్ ప్రణాళికలు, సాదృశ్యాల మేరకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్, ఏఆర్/వీఆర్, సైబర్ సెక్యూరిటీ, డ్రోన్స్, రోబోటిక్స్, ఐఓటీ, 3డి ప్రింటింగ్, జియోస్పాటియల్ టెక్నాలజీస్, స్మార్ట్ మొబిలిటీ, ఈ-లెర్నింగ్, ఎంఎంఈ మద్దతు వ్యవస్థలు, స్టార్టప్ ఇంక్యుబేషన్ తదితర రంగాల్లో సరికొత్త ఆవిష్కరణలు, పరిశోధన, విద్య కార్యక్రమాలను చేపట్టడంతో పాటు సుమారు రూ.650కోట్ల వ్యయంతో రీసెర్చ్ పార్క్‌ను కూడా ఏర్పాటు చేయాల్సి ఉన్న దృష్ట్యా అదనంగా స్థలం అవసరమని డైరెక్టర్ తన లేఖలో వివరించారు. నవకల్పనలకు, ఎంటర్‌ప్రెన్యూవర్‌షిప్, ఉపాధి అవకాశాల విస్తరణకు ఇది ఒక ప్రాంతీయ హబ్‌గా దోహదపడుతుందన్నారు. ఈ ప్రాంత సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. పరిశ్రమల అనుసంధానం, పరిశోధనలు, విద్యార్థుల ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్ అవకాశాల మెరుగుకు వీలుగా నిట్‌కు అనుబంధంగా రెండో క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని వివరించారు.

అధునాతన హంగులతో జంక్షన్ అభివృద్ధి

» పట్టణాన్ని తలపించేలా ఎల్కతుర్తి అభివృద్ధి
» వచ్చే ఏడాది ట్రిపుల్ ఐటీ, వంగరలో నవోదయ
» రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



ఎల్కతుర్తి జంక్షన్‌లో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కలెక్టర్లు స్నేహశబరీష్, హైమావతి

ఎల్కతుర్తి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రూ.5కోట్ల కుడా నిధులతో ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను చేపట్టినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులతోపాటు సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి, కుడా కమిషనర్ చాహత్‌బాజ్‌పాయ్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. పట్టణాన్ని తలపించేలా ఎల్కతుర్తిని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎల్కతుర్తిలో 132 సబ్ స్టేషన్ నిర్మాణానికి అన్ని అనుమతులు పొందామన్నారు. ఎల్కతుర్తి జంక్షన్ నుంచి మడిపెల్లి రోడ్డును సైతం నిర్మించనున్నట్లు తెలిపారు. ఇక్కడ త్వరలోనే కోర్టు ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ చేస్తున్నామన్నారు. అలాగే ట్రిపుల్ ఐటీని వచ్చే యేడాది ఎల్కతుర్తిలో ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ప్రతీ ఎకరాకు సాగునీరు

ఎస్సారెస్పీ, దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టుల ద్వారా ప్రతీ ఎకరాకు సాగు నీరు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, మురికి కాలువలతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 150 పడకల ఆస్పత్రిని 250 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసుకోవడంతో పాటు ఆరోగ్య శాఖ మంత్రి 50 పీజీ సీట్లను కేటాయించారన్నారు. వంగరలో నవోదయ విద్యాలయానికి స్థలం ఎంపిక చేశామన్నారు. హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఐదు కోర్సులతో తరగతులు నిర్వహించుకోనున్నామన్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో రమేష్‌రాథోడ్, తహసీల్దార్ ప్రసాద్‌రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టీపీసీసీ సభ్యుడు అశోక్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజీ, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి, నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఇన్‌చార్జి ఆర్జేడీగా గోపాల్



వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ విద్య ఇన్‌చార్జి వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్‌గా అజ్మీర గోపాల్‌ను నియమిస్తూ ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణాదిత్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇన్‌చార్జి ఆర్జేడీగా నియమితులైన గోపాల్‌కు వరంగల్ నోడల్ ఆఫీసర్ శ్రీధర్ సుమన్‌తో పాటు హనుమకొండ డీఐఈవో కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికలను సమర్థంగా నిర్వహించాలి

● వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలవిధులు నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి ఆధ్వర్యంలో గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు తూ.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలన్నారు. అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రామిరెడ్డి, డిప్యూటీ సీఈవో, జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పసికందు విక్రయం కేసులో నలుగురి అరెస్టు

చెన్నారావుపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నెక్కొండ మండలంలోని టేకులకుంట తండాలో పసికందు విక్రయం కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై రాజేష్‌రెడ్డి గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఇదే తండాకు చెందిన యాకుబ్- మౌనిక దంపతుల మూడు నెలల పాపను కరీంనగర్ జిల్లా కట్టారామ్‌పూర్‌కు చెందిన కల్పన- రవి దంపతులకు ఇటీవల విక్రయించారు. ఈ విషయాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గ్రామంలో విచారణ చేపట్టి యాకుబ్, మౌనిక, కల్పన, రవి నలుగురిపై కేసు నమోదు చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి కవి సమ్మేళనంలో ఓరుగల్లు

హనుమకొండ కల్చరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం బతుకమ్మ పండగను అధికారికంగా నిర్వహింపజేస్తున్న క్రమంలో ఈసారి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బతుకమ్మపై బుధవారం రాత్రి ప్రత్యేక కవిసమ్మేళనాన్ని నిర్వహించింది. ఇందులో కవయిత్రులతో పాటు కవులను కూడా ఆహ్వానించారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఇటీవలే కాళోజీ పురస్కారాన్ని అందుకున్న నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ దేవుపల్లి వాణి, గట్టు రాధిక మోహన్, బండారు సుజాత, అరుణ కీర్తిపతాక, డాక్టర్ పి.మాలతీలతతోపాటు పొట్లపల్లి శ్రీనివాసరావు, బిల్ల మహేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో ఇటీవల సాంస్కృతిక శాఖ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డిని కలిసి అభినందించారు.



సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డిని అభినందిస్తున్న వరంగల్ కవులు



లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన పోస్టర్ల ఆవిష్కరణ

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఎల్బీనగర్ కొత్తపేటలో ఏర్పాటు చేయనున్నట్లు అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలోనే పద్మశాలీ నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన బ్రోచర్ పోస్టర్ కరపత్రాలను అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని గుండు ప్రభాకర్ అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాల కో ఆర్డినేటర్లు వడ్నాల నరేందర్, పున్నా గణేష్, రవితేజ, శ్రావణ్, సూర్యకాంత్, జగన్నాథం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



భద్రకాళి దేవాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేసిన పద్మశాలీ నాయకులు

కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగినులు



పద్మావతి కాలేజీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న టీచర్లు



అరకులో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండగను పురస్కరించుకొని వరంగల్ కలెక్టరేట్‌లో జిల్లా యంత్రాంగం, టీఎన్‌జీవో, టీజీవో, రెవెన్యూ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొని రంగురంగుపూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సంప్రదాయంగా పూజలు చేశారు. బతుకమ్మ వేడుకతో కలెక్టరేట్ కార్యాలయంలో సందడి నెలకొంది. ఈ వేడుకల్లో టీఎన్‌జీవో జిల్లా అధ్య క్ష, కార్యదర్శులు గజ్జెల రామ్‌కిషన్, గాజె వేణుగోపాల్, టీజీవో అధ్యక్షుడు రామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

● మట్టెవాడ : నగరంలోని మట్టెవాడలో గల చారిత్రక వేణుగోపాల స్వామి ఆలయంలో గురవారం బతకుమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన మహిళలకు శ్రీవేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ ఇరుకుళ్ళ రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆలయ దర్మకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ..

పోచమ్మమైదాన్ : వరంగల్ నగరంలోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ధృవ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఎల్బీనగర్‌లోని పద్మవతి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకలకు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల బతుకమ్మలు పేర్చి ఉత్సవానికి తరలివచ్చారు. ధృవ విద్యాసంస్థల డైరక్టర్, పద్మవతి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల సంపత్, ధృవ విద్యాసంస్థల చైర్మన్, ధృవ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల శ్రీనివాస్, ధృవ విద్యాసంస్థల డైరక్టర్, బాయ్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల సతీష్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అరకులో బతుకమ్మ సంబురాలు...

శంభునిపేట : ఆంధ్రప్రదేశ్‌లోని అరకు వ్యాలీలో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు నగరంలోని ఖిలావరంగల్ ప్రాంతానికి చెందిన మహిళలు. ఖిలావరంగల్‌లో గల స్నేహ పరపతి సంఘం ఆధ్వర్యంలో 120 మంది సభ్యులు విహారయాత్రకు వెళ్ళారు. గురువారం రాత్రి మహిళలు అంతా కలిసి బతుకమ్మ సంబురాలను అట్టహాసంగా జరుపుకున్నారు. తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మను ఎక్కడున్నా వేడుకలా జరుపుకుంటారని ఈ సందర్భంగా 38 డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమాదామోదర్‌యాదవ్ తెలిపి వారితో కలిసి బతుకమ్మను ఉత్సాహంగా ఆడారు. స్నేహ పరపతి సంఘం అధ్యక్షులు కొండ్ర వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కొండ్ర గోపి, కోశాధికారి సిద్దంశెట్టి పూర్ణచందర్, కమిటీ బాధ్యులు సిద్దంశెట్టి అనిల్ కుమార్, రాజు బజ్జూరి ప్రసాద్, కొండ్ర మధు, రాజు, తోటకూరి రవీందర్, బజ్జూరి ప్రభాకర్ మహిళలు పాల్గొన్నారు.

● రంగశాయిపేటలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జక్కం దామోదర్, ఎలుగు రవికుమార్, బొలిశెట్టి కమలాకర్, కోల రాము, మానుపాటి వెంకటేష్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో 11 మహిళా జట్లు ఆటపాటలతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నా యి. కాకతీయ సేవా సమితి అధ్యక్షులు నరసింహరాములు మాట్లాడుతూ గత పాతికేళ్లుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి రాజు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఇరుకుళ్ల రమేష్



రంగశాయిపేటలో బతుకమ్మల పోటీలకు వచ్చిన మహిళలు

ఘనంగా మహాచండీ హోమం

పోచమ్మమైదాన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ నగరం మూడవ డివిజన్ పైడిపెల్లిలోని పురాతన శివాలయంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మహా చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు శివయ్య నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి హోమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ లింగం సంపత్, వైస్ చైర్మన్ కూనమళ్ల సారంగపాణి, శ్యాం, లక్ష్మిప్రియ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పోచమ్మమైదాన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ పైడిపెల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జన్ను బద్రి కుటుంబానికి కాంగ్రెస్ శ్రేణులు చేయూతనందిచాయి.. స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారం గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు జన్ను బాబు, ఎర్రోళ్ల ప్రసాద్, సింగారపు కుమార్, మటెడ ఐలయ్య, మామిడాల రాజేంద్రప్రసాద్, జన్ను అనిల్, సంపత్ పాల్గొన్నారు.

విద్యా నిధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఎస్సీ విద్యార్థులు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో చదవాలనుకునే వారికి ఉపకార వేతనం అందజేయడం జరుగుతుందన్నారు. డిగ్రీ, పీజీలలో 60 శాతం మార్కులు పొందిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. నవంబరు 19వ తేదీలోగా www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పలువురికి జరిమానా

మట్టెవాడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) :మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 17 మంది వాహనదారులకు గురువారం వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అప్పోజు వెంకటేశం జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె సుజాత తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ 17 మంది వాహనదారులకు రూ. 21,200 జరిమాన విదించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ తెలిపారు.

భద్రకాళి ఆలయంలో జనగామ ఇన్‌చార్జి కలెక్టర్ దంపతుల పూజలు

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని జనగామ ఇన్‌చార్జి కలెక్టర్ పర్మార్ పింకేష్‌కుమార్ ఐఏఎస్ దంపతులు దర్శించుకున్నారు. గురువారం రాత్రి ఆలయానికి చేరుకున్న కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం కలెక్టర్ దంపతులకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.



అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ దంపతులు

ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షుడికి అభినందనల వెల్లువ

పోచమ్మమైదాన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతికిరణ్, ప్రధాన కార్యదర్శి వేముల అశోక్‌కు గురువారం వరంగల్ జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు బన్న ప్రభాకర్, మార్టిన్ లూథర్, జన్ను రవి, గడ్డం మహేందర్, మంతెన అనిత, మారుముల ప్రవీణ్, మేకల రాజు, ఉసిల్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

శేఖర్‌బాబు స్ఫూర్తి అనుసరణీయం

● స్మారక నాటకోత్సవ ముగింపు వేడుకల్లో మధుసూదనాచారి

హనుమకొండ కల్చరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో మూడురోజుల పాటు హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి స్మారక నాటకోత్సవాలు గురువారం రాత్రితో ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని ముగింపు వేడుకలు ప్రారంభించారు. శేఖర్‌బాబును స్మరించుకుంటూ 8 ఏళ్లుగా ఇలాంటి నాటకోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా వరంగల్‌లోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ నటులు, దర్శకులు, ఓరుగల్లుకు తొలి బంగారు నంది అవార్డును తీసుకొచ్చిన బీఎం.రెడ్డికి పందిళ్ల శేఖర్‌బాబు స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. జ్ఞాపిక దుశ్శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. నాటకోత్సవ సమితి ఆహ్వాన సంఘం అధ్యక్షుడు వనం లక్ష్మీకాంతారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పారితోషికదాతగా పాల్గొన్న ఆర్యవైశ్య నాయకులు గట్టు మహేశ్‌బాబు మాట్లాడుతూ.. కళలకు, కళాకారులకు నిలయంగా బాసిల్లుతున్న ఓరుగల్లు నగరంలో శేఖర్‌బాబు సంస్మరణార్థం నాటకోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీరామోజు సుందరమూర్తి, పందిళ్ల అశోక్, రమేశ్‌బాబు, శ్రీకాంత్, సదానందం, చక్రపాణి, నల్లమల రవి తదితర అనేక మంది కళా రంగ ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవాడ సాంస్కృతిక సమితి వారి ఆధ్వర్యంలో సుఖమంచి కోటేశ్వర్‌రావు రచన దర్శకత్వంలో మమ్మల్ని బతకనివ్వండి నాటిక ఆద్యంతం అలరింపజేసింది. ప్రేక్షకులను ఆలోచింపజేసే ఇతివృత్తంతో కొనసాగింది. అదే విధంగా జగదేకసుందరి పద్యనాటకాన్ని విద్వాన్‌పత్తి ఓబులయ్య రచన, దర్శకత్వంలో ప్రదర్శించారు. ఆహ్వానసంఘం పక్షాన దేవరాజ్ రవీందర్‌రావు స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన అనేక మంది కవులు, కళాకారులు పాల్గొన్నారు.

ఆటో డిక్కీలో భద్రపర్చిన నగదు చోరీ

మట్టెవాడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వరంగల్ ములుగురోడ్‌లోని కార్ల షోరూమ్‌లో కారు కొనుగోలు చేసేందుకు వచ్చిన హనుమకొండకు చెందిన వ్యక్తి ఆటో డిక్కీ నుంచి గురువారం సాయంత్రం రూ. 2 లక్షల 50వేల నగదు చోరీకి గురైనట్లు మట్టెవాడ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. హనుమకొండ ప్రాంతానికి చెందిన మహేశ్ తన ఆటో డిక్కీలో రూ. 2.50 లక్షలు భద్రపర్చుకొని ములుగురోడ్‌లోని కార్ల షోరూంకు వచ్చాడు. ఆటోను షోరూం వద్ద పార్కు చేసి షోరూమ్‌కు వెళ్లి కార్లను పరిశీలించి తిరిగి ఆటో వద్దకు వచ్చి డిక్కీ తెరిచి ఉండడంతో అందులో భద్రపర్చిన రూ. 2 లక్షల 50 వేలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. వెంటనే మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మట్టెవాడ పోలీసులు షోరూం ప్రాంతంలో సీసీ ఫుటేజీను పరిశీలించి కేసు నమోదు చేశారు.

ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు



ట్రాన్స్‌జెండర్స్‌తో ఆర్‌పీఎఫ్ సీఐ పి.శ్రీనివాస్‌గౌడ్

గిర్మాజిపేట, సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి) : రైళ్లు, రైల్వేస్టేషన్‌లలో ప్రయాణికుల నుంచి డబ్బులు వసూలు పేరుతో ప్రయాణికులను ఎలాంటి ఇబ్బందులు కలిగించినా రైల్వే చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాన్స్‌జెండర్స్‌ను వరంగల్ ఆర్‌పీఎఫ్ సీఐ పి.శ్రీనివాస గౌడ్ హెచ్చరించారు. గురువారం వరంగల్ రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్‌ఫాంలోని ఆర్‌పీఎఫ్ ఠానా ఎదురుగా ఏర్పాటుచేసిన ట్రాన్స్‌జెండర్స్ కౌన్సెలింగ్ సమావేశంలో సీఐ మాట్లాడారు. రైళ్లలో ట్రాన్స్‌జెండర్స్ ప్రయాణికుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. అలాగే డబ్బులు వసూలు చేసే సమయంలో ప్రయాణికులను ఇరిటేషన్ పెట్టడం, ఇబ్బందులకు గురిచేయడం జరుగుతున్నదని ప్రయాణికుల నుంచి రైల్వే కంట్రోల్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన చెప్పారు. ఈలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ట్రాన్స్‌జెండర్స్ వారి గ్రూపు నాయకులదేనని అన్నారు. ట్రాన్స్‌జెండర్స్‌కు సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపును ప్రభుత్వం ఇచ్చిందని, అలాగే పలు సంక్షేమ కార్యక్రమాలను ట్రాన్స్‌జెండర్స్‌కు అమలుచేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణలో ట్రాన్స్‌జెండర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని వారంతా చాలా గౌరవంగా జీవనం సాగిస్తున్నారని ఆయన వివరించారు. ట్రాన్స్‌జెండర్స్ రైళ్లలో డబ్బులు వసూలుచేయడం మానుకుని ప్రభుత్వసంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంలో ఆర్‌పీఎఫ్ సంపూర్ణ సహకారం అందిస్తుందని సీఐ శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. కార్యక్రమంలో వరంగల్ రైల్వే స్టేషన్ మేనేజర్ సారయ్య, కాజీపేట ఆర్‌పీఎఫ్ సిఐ చటర్జీ, వరంగల్ ఆర్‌పీఎఫ్ ఎస్సై వెంకటేశ్వర్లు, ఎఎస్సై ఎం.వి.రావు, ట్రాన్స్‌జెండర్స్ నాయకులు లైలా, అర్చన, అనిష్కలతో పాటుగా పలువురు ట్రాన్స్‌జెండర్స్ పాల్గొన్నారు.

కోటలో ఉప స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం



కోటలో ఉపస్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సమ్మయ్య

శంభునిపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛభారత్‌లో భాగంగా గురువారం ఖిలా వరంగల్ కోటలో ఉపస్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓ ప్రైవేటు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పురావస్తు శాఖ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గడ్డం సమ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 50 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, పురావస్తు శాఖ సిబ్బంది, అతిథులు ఖిలావరంగల్ కోటలోని చారిత్రక కట్టడాలతో పాటు పరిసరాలను శుభ్రపరిచారు. సామాజిక బాధ్యతతో కోట పరిసరాలను శుభ్రం చేసిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆర్కియాలజీ అధికారులు అభినందించారు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో విద్యార్థులు తీసుకుంటున్న చొరవను పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ప్రశంసించారు. అనంతరం గైడ్ రవి యాదవ్ విద్యార్థులకు కోట విశిష్టతను వివరించారు. ఆర్కియాలజీ శాఖ సూపరిండెంట్ డాక్టర్ ఎన్ నిహిల్దాస్, డిప్యూటీ, అసిస్టెంట్ సూపరింటెండెంట్, ఇంజనీర్‌లు డాక్టర్ హెచ్‌ఆర్ దేశాయ్, డాక్టర్ రోహిణి పాండ్య, కె కృష్ణచైతన్య, పి. కిషోర్‌కుమార్ రెడ్డి, డాక్టర్ ఈశారపు సాయికృష్ణ, కన్సర్వేషన్ అసిస్టెంట్‌లు ఎం మల్లేశం, జూపల్లి రాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.రవీందర్, ఏవీవీ జూనియర్ కళాశాల కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

దామెర చెరువు అభివృద్ధికి శాఖాపరమైన చర్యలు

● నీటి పారుదల శాఖ డీఈఈ మధుసూదన్ రెడ్డి ● చెరువును సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

కరీమాబాద్, సెప్టెంబరు25(ఆంధ్రజ్యోతి): ఖిలావరంగల్ మండలంలోని జక్కలొద్ది సమీపంలో ఉన్న దామెర చెరువు అభివృద్ధికి శాఖాపరమైన చర్యలు చేపడుతామని నీటిపారుదల శాఖ డీఈఈ మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం డీఈఈ మధుసూధన్ రెడ్డి, ఏఈ శ్యాంలు దామెర చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు ఇరిగేషన్ అధికారులతో తమ సమస్యలను చెప్పుకున్నారు. రైతుల నుంచి ఫిర్యాదులు విన్న ఇరిగేషన్ అధికారులు స్థానిక రైతు ప్రతినిధులతో కలిసి ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి చెరువు మత్తడి పరిస్థితి, అదేవిధంగా కుంగిపోయిన కట్ట, పనిచేయకుండా ఉన్న తూములను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఈ మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ వర్షానికి మరో మూడు ఇంచుల వరకు చెరువులోకి నీరు చేరితే అమ్మవారిపేట వైపుగా నీరు వెళ్ళిపోతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. త్వరలోనే ఈ దామెర చెరువు పరిరక్షణ, అభివృద్ధికి శాఖపరమైన చర్యలు చేపడుతామని తెలిపారు. చెరువు పరిశీలనకు వచ్చిన నీటి పారుదల శాఖ అధికారుల స్థానిక రైతులు శెంకేసి వెంకటేశ్వర్లు, సత్యనారాయణమూర్తి, రాజేందర్, తదితరులు ఉన్నారు.



ఇరిగేషన్ అధికారులతో రైతులు

దీన్‌దయాల్ ఆశయాలను కొనసాగించాలి



కోట పరిసరాలను శుభ్రం చేసిన విద్యార్థులు




బీజేపీ కార్యాలయంలో దీన్‌దయాల్ చిత్రపటానికి నివాళులు


శంభునిపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : భరతమాత ముద్దుబిడ్డ పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ అనుసరించిన సాంస్కృతిక జాతీయవాద విలువలను పాటిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని బీజేపీ శివనగర్ మండల్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ అన్నారు. నగరంలోని శివనగర్‌లో గల దీన్‌దయాల్ ఉపాధ్యాయ పట్టణ కౌశల్ యోజన కార్యాలయంలో గురువారం పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహమ్మద్ రఫీ ముఖ్య అతిథిగా పాల్గొని దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. భారతదేశం గర్వించదగ్గ నాయకులు దీన్‌దయాల్ ఉపాధ్యాయ అన్నారు. సమగ్ర మానవతావాద సిద్ధాంతంలో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారని దాని అనుసరిస్తూ బీజేపీ పార్టీ పుట్టిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోనే 1940లో రాష్ట్ర ధర్మం మాస పత్రికను స్థాపించి జాతీయ విదులను తెలిపారన్నారు. సర్వోదయ, స్వదేశీ, స్వయం సమృద్ధి అనే అంశాలతో దేశ ప్రగతికి మార్గనిర్దేశకాలు రూపొందించారన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. అనంతరం మాకే నామ్ పే ఏక్ పేడ్ పేరిట మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సేవా పక్ష మండల కోకన్వీనర్ తోట సాగరిక, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పోశాల సతీష్, బోడకుంట్ల శివశంకర్, కందుకూరి విజయ్ కుమార్, దీన్‌దయాల్ ఉపాధ్యాయ పట్టణ కౌశల్ యోజన సెంటర్ ప్రాజెక్ట్ మేనేజర్ పరిమళ అమృత, ఇన్‌చార్జి దార భాస్కర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● మిల్స్‌కాలనీ : బీజేపీ, జనసంఘ్ వ్యవస్థాపక సభ్యులు పండిట్ దీన్‌దయాల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్‌సా, డాక్టర్ వన్నాల వెంకటరమణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎస్. కృష్ణారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, రఘునారెడ్డి, కుమార్, మురళీకృష్ణ, రవీందర్, సంగీత్ పాల్గొన్నారు.


ఆలయాల్లో దేవి శరన్నవరాత్రులు, చండీ హోమాలు




త్రిమూర్తి అలంకరణలో రాజరాజేశ్వరి అమ్మవారు



శంకర మఠంలోని శారదా మాతకు హారతిస్తున్న అర్చకులు



దత్త క్షేత్రంలో మహాలక్ష్మి అమ్మవారు



జ్ఞాన సరస్వతి పీఠంలో సరస్వతి అమ్మవారు

- అలంకణలు - అన్నదానాలు

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి):నగరంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రోత్సవాలు గురువారంకు నాలుగో రోజుకు చేరుకున్నాయి. నగరంలోని అన్ని దేవాలయాల్లో అమ్మవారి మండపాలలో ఉదయం , సాయంత్రం పూజలు, చండీ హోమాలు జరిగాయి. భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకున్నారు. ఎంజీఎం సెంటర్‌లోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో నవరాత్రి సందర్భంగా అమ్మవారిని త్రిమూర్తి రూపంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శ్రీనివాస కాలనీలోని శృంగేరి శంకర మఠంలో శారదామాత అమ్మవారికి పూజలు నిర్వహించి హారతి జరిపారు. భద్రకాళి రోడ్డులోని శ్రీజ్ఞాన సరస్వతి పీఠంలో సరస్వతి దేవి అమ్మవారికి శ్రీవిద్య ఉపాసకులు పవన్ కుమార్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమాలు జరిపారు. ములుగు రోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారికి అర్చకులు రాపాక గోపీకృష్ణ శర్మ మహా పూజలు నిర్వహించారు. చండీ హోమం, గో పూజలు నిర్వహించిన అనంతరం మహా మంగళ హారతి , మహా అన్నదానం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : వరంగల్
Warangal ACO - 9985410955,
Wardhannapet SR - 9030847926
Warangal -2 SR- 9154400953,
Narsampet SR -7702378153 ACM - 9985411664

మాజీ మేయర్ గుండా ప్రకాష్ అరెస్టు

- చిట్టీ లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వనందుకు కేసు
- పరకాల సబ్‌జైలుకు రిమాండ్



వరంగల్ లీగల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): చిట్టీ సభ్యులకు డబ్బులు ఇవ్వకుండా మోసానికి పాల్పడిన భవిత శ్రీ చిట్‌ఫండ్ చైర్మన్, మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావుపై చీటింగ్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం పోలీసులు ఆయనను కోర్టుకు హాజరుపర్చగా 15 రోజుల పాటు రిమాండ్‌కు పంపుతూ రెండో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఇన్‌చార్జి, హనుమకొండ జిల్లా మొదటి అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రావణ స్వాతి చింతాడ ఆదేశాలు జారీ చేశారు. ఇదే కేసులో మరో ఇద్దరు నిందితులు భవితశ్రీ చిట్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ తాటిపెల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగరాజు, గుమస్తా సుశాంత్ పరారీలో ఉన్నట్లు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హనుమకొండ జిల్లా పరకాల గ్రామానికి చెందిన వంగల పరమానందం భవితశ్రీ చిట్‌ఫండ్‌లో సభ్యుడిగా చేరాడు. 2021 ఏప్రిల్ 14న చిట్టీకాలం పూర్తికాగా, సుమారు రూ.1,60,89,768 చిట్టీ డబ్బులు చిట్ ఫండ్ నుంచి రావల్సి ఉంది. అయితే చాలా రోజులు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. అనంతరం రూ.37లక్షల 50వేలు బదిలీ చేశారు. మిగతా రూ.1,23,39,768 ఇవ్వకుండా ఏదో కారణం చెబుతూ వాయిదా వేస్తూ వచ్చారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ప్రకాష్‌రావుతో పాటు మరో ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చారు. న్యాయమూర్తి కేసు విచారణ చేసి 15రోజులపాటు పరకాల సబ్ జైలుకు రిమాండ్‌కు పంపుతూ ఆదేశాలు జారీ చేశారు.

బిల్లు చేయాలంటే లంచం తప్పదన్నాడు..

- ఏసీబీ వలలో ఔట్ సోర్సింగ్ సైట్ ఇంజనీర్
- రూ.8వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



పట్టుబడ్డ టీజీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ సామల రమేష్

6

గ్రూప్-1లో మెరిసిన రత్నాలు

ఉమ్మడి జిల్లా నుంచి పలువురు ఉన్నత ఉద్యోగాలకు ఎంపిక



తేజస్వినిరెడ్డి తౌటం రోహిత్



బానోతు వనజ కూస రవికుమార్ అల్లెపు మౌనిక ఉదయ్‌కుమార్ బొక్క సుధీర్

- పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచే ఎక్కువ
- పట్టుదలతో ఏళ్ల తరబడి శ్రమించి విజయకేతనం
- 4వ ర్యాంకుతో ఆర్డీవోగా తేజస్వినీ రెడ్డి
- 13వ ర్యాంకుతో డిప్యూటీ కలెక్టర్‌గా తౌటం రోహిత్
- డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన జూనియర్ లెక్చరర్ వనజ
- ఏజెన్సీ పల్లె నుంచి ఎంపీడీవోగా కూస రవికుమార్
- డీఎస్పీగా ఎంపికైన పంక్చర్ షాప్ నిర్వాహకుడి కూతురు
- గత ఏడాది తమ్ముడు సివిల్స్... ఇప్పుడు అన్న గ్రూప్-1...
- రఘునాథపల్లిలో ప్రతిభచాటిన కొయ్యడ బ్రదర్స్
- ఆయా కుటుంబాల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు

ప్రతిభ వికసించింది.. పట్టుదల ఫలించింది.. 'శ్రమయేవ జయతే' అనే సూక్తి తన శక్తిని చాటింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో ఉమ్మడి జిల్లా నుంచి పలువురు ఉన్నత ఉద్యోగాలు సాధించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత మొట్ట మొదటి గ్రూప్-1 నియామకాలు ఎట్టకేలకు కొలిక్కి రావడంతో విజేతల కలలు ఫలించినట్లయింది. 4వ ర్యాంకుతో జిన్నా తేజస్వినీ రెడ్డి ఆర్డీవో, 13వ ర్యాంకుతో తౌటం రోహిత్ డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం సాధించారు. అలాగే జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న వనజ డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. జేడీ మల్లంపల్లిలో పంక్చర్ షాప్ నిర్వాహకుడి కూతురైన మౌనిక ఏకంగా డీఎస్పీ జాబ్ కొట్టింది. రఘునాథపల్లికి చెందిన కొయ్యడ ఉదయ్ మునిసిపల్ కమిషనర్‌గా ఎంపిక కాగా, ఆయన తమ్ముడు ప్రణయ్ గత ఏడాది ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. ఇంకా అనేకమంది ప్రతిభావంతులు ఉత్తమ ర్యాంకులతో కొలువులను కైవసం చేసుకున్నారు. విజేతల్లో ఎక్కువ మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం.

- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్

7

ఛాన్స్.. ఛాన్స్..



మద్యం షాపుల టెండర్లకు నేటి నుంచే దరఖాస్తుల స్వీకరణ

- అక్టోబర్ 18వరకు గడువు... 23న లక్కీ డ్రా
- ఫీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంపు
- వరంగల్ అర్బన్, రూరల్‌లో గౌడ్స్‌కు 29, ఎస్సీలకు 16, ఎస్టీలకు 3 షాపుల కేటాయింపు

వరంగల్ క్రైం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మద్యం షాపుల టెండర్‌కు లైసెన్స్‌ల గడువు పూర్తికాక ముందే ప్రభుత్వం రెండు నెలల ముందే నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో రూ.2లక్షలు ఉన్న టెండర్ ఫీజు(నాన్ రిఫండబుల్)ను ఈసారి రూ.3లక్షలకు పెంచి ప్రభుత్వ ఖజానా నింపేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో 2025-27 మద్యం పాలసీని అమలు చేసేందుకు జిల్లాల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు అంతా సిద్ధం చేశారు.

రిజర్వేషన్ల డ్రా తీసిన కలెక్టర్లు

మద్యం షాపులలో ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం గౌడ్స్‌కు 15శాతం రిజర్వేషన్లు కేటాయించింది. గురువారం మద్యం షాపుల టెండర్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించిన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, సత్య శారదల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, హనుమకొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, వరంగల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో రిజర్వేషన్లకు డ్రా తీశారు. వరంగల్ రూరల్‌లో 57 వైన్‌షాపులు ఉండగా, వరంగల్ అర్బన్‌లో 67 షాపులు ఉన్నాయి. లక్కీ డ్రాలో వరంగల్ రూరల్‌లో ఉన్న 57షాపులకు గౌడ్స్‌కు 14, ఎస్టీలకు 2, ఎస్సీలకు 6షాపులు కేటాయించారు. వరంగల్ అర్బన్‌లో 67 షాపులకు గౌడ్స్‌కు 15 షాపులు, ఎస్సీలకు 10, ఎస్టీలకు ఒక షాపు కేటాయించారు.

గత టెండర్‌లో 7,500 దరఖాస్తులు

గత మద్యం పాలసీలో రూ.2లక్షల నాన్‌రిఫండబుల్ ఫీజు ఉన్నప్పుడు వరంగల్ రూరల్‌లో సుమారు 2,500 దరఖాస్తులు రాగా, వరంగల్ అర్బన్‌లో 5,000 దరఖాస్తుల వరకు వచ్చినట్లుగా ఆబ్కారీ లెక్కలు చెబుతున్నాయి. ఆ లెక్క ప్రకారం రూ.150కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వచ్చాయి. ఈసారి టెండర్లలో సుమారుగా 10వేల వరకు దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా వ్యాపారస్తులను ఆకట్టుకునే విధానాలను కొత్త నోటిఫికేషన్‌లో రూపొందించారు.

స్టేషన్‌ల వారీగా దరఖాస్తుల స్వీకరణ

రెండు జిల్లాల్లోని ఖిలావరంగల్, హనుమకొండ, వరంగల్ అర్బన్, కాజీపేట, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరించేందుకు స్టేషన్ల వారిగా ఈఎస్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసినట్లుగా ఆయా జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వెల్లడించారు. నోటిఫికేషన్‌లో ఉన్న ప్రతీ అంశాన్ని దరఖాస్తు వేసే క్రమంలో టెండర్‌దారుడికి వివరించేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాట్లు చేస్తామన్నారు. గతంలో నాలుగు వాయిదాల్లో కట్టే లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో కట్టేందుకు వెసులుబాటు కల్పించారు.

- జనగామ జిల్లా పరిధిలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో గతంలో 47మద్యం దుకాణాలు ఉండగా తాజాగా జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఒకటి చొప్పున పెరగడంతో వీటికి షాపుల సంఖ్య 50కి చేరింది. మద్యం దుకాణాల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్‌ను ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా జిల్లాలోని 47 దుకాణాల్లో గౌడలకు 13, ఎస్సీలకు 5, ఎస్టీలకు ఒక షాపు లెక్కన మొత్తంగా 19 షాపులు రిజర్వ్ కానున్నాయి. మిగతా 31 మద్యం దుకాణాలు ఓపెన్ కేటగిరీ కింద ఎంపిక చేశారు.
- మహబూబాబాద్ జిల్లాలోని 18 మండలాల పరిధిలో గతంలో 59 మద్యం దుకాణాలు ఉండగా, ప్రస్తుతం కేసముద్రంలో ఒకటి, తొర్రూరులో మరొకటి చొప్పున పెరగడంతో షాపుల సంఖ్య 61కి చేరింది. గౌడ కులస్తులకు 13, ఎస్సీలకు 05, ఎస్టీలకు (నాన్ ఏజెన్సీ) 01, ఎస్టీలకు (ఏజెన్సీ)లో 11, జనరల్‌కు 31 షాపులు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలిపారు.
- జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో 2023-25 మద్యం పాలసీ కింద 59 దుకాణాలు ఏర్పాటు అయ్యాయి. వీటిలో భూపాలపల్లి జిల్లాలో 30, ములుగు జిల్లాలో 29 ఉన్నాయి. ములుగు జిల్లా వేరైనప్పటికీ ఎక్సైజ్ శాఖ మాత్రం ఒక్కటిగానే పరిగణిస్తోంది. భూపాలపల్లి జిల్లా నుంచి ములుగు జిల్లాకు సంబంధించి ఎక్సైజ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

నిట్‌కు రెండో క్యాంపస్

- మరో 150 ఎకరాల స్థలం కేటాయించాలి
- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి డైరెక్టర్ సుబుధి లేఖ
- ధర్మసాగర్, మడికొండ, జనగామను పరిశీలించాలని వినతి

7

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖల స్థిరాస్తి, నా క్లయింటు **చింతం రత్నమాల భర్త : సూర్యనారాయణ,** ఇంటి నెం: 11-24-97, శాతవాహనపురి, దేశాయిపేట్ రోడ్, వరంగల్ గార్కి చెందినది, సదరు భూమిపై గౌరవ 3వ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వరంగల్ నందు, **శ్రీమతి పనికెల విజయలక్ష్మి, పనికెల రేవంత్ ల**పై **O.S. 749/2015** పర్మినెంట్ ఇంజక్షన్ కోసం దావా వేసి నా క్లయింట్ గెలిచినారు. అయినప్పటికి **శ్రీమతి పనికెల విజయలక్ష్మి** మరి కొంత మంది వ్యక్తులు కలిసి తప్పుడు దస్తావేజులు సృష్టించి అక్రమంగా ప్రవేశిస్తూ, అమ్మటానికి ప్రయత్నం చేయుచున్నారని తెలిసింది కావున సదరు భూమిపై ఎవ్వరైనా, ఏవిధమైనా లావాదేవీలు జరిపినచో అవి చెల్లనేరవని సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయునైనది.

షెడ్యూల్ ఆస్తి

సర్వేనెం: 130/L (పాతది), 130/L1 (కొత్తది) ఏనుమాముల గ్రామం, మరియు మండలం, వరంగల్ జిల్లా వ్యవసాయ భూమి విస్తీర్ణం 0-30 గుంటలు, గల దాని **హద్దులు : తూర్పు :** అమ్మిన వారి భూమి, **పడమర :** కె.అశోక్ గారి భూమి, **ఉత్తరం :** దుర్గయ్య గారి భూమి, **దక్షిణం :** దారి

Sd/- VIJAYVARDHAN YADAV B.Sc.,M.B.A.,L.L.B., Advocate
H.No: 28-1-123, Vill: Pegadapally, Mdl: Hasanparthy, Dist :- Warangal, Cell.No: 8686864004, 9848140961

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
DURGAMBA SAW MILL
TIMBER & FURNITURE WORKS
ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు, కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు
సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
V. Sathish Kumar Cell: 94402 24119
V. Ramakrishna 98491 42958
HUNTER ROAD, WARANGAL - 506 002. (T.S.)

VAAGDEVI ENGINEERING COLLEGE
An Autonomous institution | Accredited by NAAC with 'A+' Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
CET CODE: VGWL Khammam Road, Bollikunta, Warangal-506 005, Telangana State
ADMISSION NOTIFICATION - M.TECH/MBA & MCA category 'B' SEATS FOR THE A.Y.2025-26
Candidates seeking admissoin into M.Tech - VLSI System Design, M.Tech - Computer Science and Engineering Specializations, MBA & MCA courses under Category 'B' seats for the academic year 2025-26 should apply in the prescibed application form. The candidates may obtain application form from the college office or download from the college website.
Last date for submission of filled - in application along with neccessory documents is 03.10.2025 by 05:00 pm.
Note: Admissions will be made as per the TSCHE guidelines.
Date: 25.09.2023 Sd/- Principal
88865369699 /6301009369 www.vecw.edu.in

ఎడతెగని వానలు

- ములుగు జిల్లాలో కుంభవృష్టి
- రానున్న మూడు రోజులూ ఇదే పరిస్థితి



కమలాపురం ఇంటెక్‌వెల్ వద్ద నెమ్మదిగా పెరుగుతున్న గోదావరి వరద

హనుమకొండ, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లాలో 24 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గత రాత్రి సుమారు అరగంట పాటు భారీ వర్షం కురియగా ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా ముసురు పడుతూనే ఉంది. జిల్లాలో సరాసరి 34 మి.మీ. వర్ష పాత నమోదైంది. ములుగు జిల్లా ఏటూరునాగారంలో భారీ వర్షం పడింది. 112 మి.మీ. వర్షపాతం రికార్డయింది. వరంగల్ జిల్లాలో తేలికపాటి వర్షాలు కురిశాయి. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాయుగుండం ప్రభావంతో రానున్న రెండు మూడు రోజుల్లో ఉమ్మడి జిల్లాలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. జయశంకర్ భూపాపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది.

మార్కెట్‌కు వరుస సెలవులు

వరంగల్‌సిటీ, సెప్టెంబరు 25 :(ఆంధ్రజ్యోతి) : ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు తొమ్మిది రోజులపాటు సెలవులు ప్రకటించినట్లు ఆ మార్కెట్ కమిటీ కార్యదర్శి గుగులోతు రెడ్యా తెలిపారు. రేపు శనివారం వారంత యార్డు బంద్, ఆదివారం సాధారణ సెలవు, సోమవారం చాంబర్ వారి కోరిక మేరకు, మంగళవారం దుర్గాష్టమి వేడుకలు, బుధవారం మహానవమి, గురువారం విజయదశమి, గాంధీ జయంతి వేడుకలు, శుక్రవారం విజయదశమి ప్రభుత్వ సెలవు ఉంటుందన్నారు. శనివారం వారంతపు సెలవు. తిరిగి సోమవారం మార్కెట్లో యథావిధిగా క్రయ విక్రయాలు జరుగుతాయని కార్యదర్శి తెలిపారు. ఈ విషయాన్ని గమనించి రైతులు, కార్మికులు వ్యాపారులు మార్కెట్ కమిటీకి సహకరించాలని కార్యదర్శి కోరారు.

ఆరేళ్ల బాలుడి హత్య

- మెడకు ఉరి బిగించి చంపినట్లుగా ఆనవాళ్లు
- రెండు నెలల కిందట ఇదే బాలుడిపై కత్తితో హత్యాయత్నం
- నారాయణపురంలో కలకలం



మనీష్ కుమార్ (ఫైల్)

కేసముద్రం, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి) : రెండు నెలల క్రితం హత్యాయత్నానికి గురైన ఓ బాలుడు, తాజాగా గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హత్యకు గురయ్యాడు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. తమ ఇంట్లోనే పందుల మనీష్‌కుమార్(6) హత్యకు గురయ్యాడు. ఎస్‌ఐ మురళీధర్‌రాజ్, బాధితులు, గ్రామస్థులు తెలిపిన ప్రకారం... నారాయణపురం గ్రామానికి చెందిన పందుల ఉపేందర్-శిరీష దంపతులకు ముగ్గురు కుమారులు సంతానం. చిన్నకుమారుడు నిహాల్ పదినెలల క్రితం సంపులో పడి మృతి చెందాడు. రెండో కుమారుడు మోక్షిత్ ఉన్నాడు. ఆరేళ్ల పెద్దకుమారుడు మనీష్‌కుమార్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం మనీష్ కుమార్‌కు జ్వరం ఉందని ఇంట్లో పడుకోబెట్టి తల్లి బతుకమ్మ వద్దకు వెళ్లింది. రాత్రి 8 గంటల ప్రాంతంలో బాలుని తాత, నానమ్మ ఇంటికి వచ్చి బాబును లేపేందుకు ప్రయత్నించగా.. చలనం లేకుండా పడి ఉన్నాడు. దీంతో ఇరుగురుపొరుగు వారి సహాయంతో స్థానిక ఆర్ఎంపీ వద్దకు తీసుకువెళ్లగా మృతి చెందినట్లు చెప్పా డు. అక్కడి నుంచి బాబు మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు. రాత్రి తండ్రి ఉపేందర్ బాలుడి మెడపై ఉరివేసినట్లుగా గాట్లు ఉండడం గమనించి, వెంటనే తన సోదరుడికి తెలుపగా ఆయన పోలీసులకు సమాచారం అందించారు.

మిస్టరీగా మారిన హత్య, హత్యాయత్నం..

ఇదిలా ఉండగా గత జూలై 30న రాత్రి ఇదే బాలునిపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డారు. ఆ కేసు మిస్టరీ తేలకముందే తాజాగా హత్యకు గురి కావడం కలకలం రేపుతోంది. ఆ కేసును పోలీసులు ఛేదించి ఉంటే ఈ రోజు ఇలా జరిగి ఉండేదని కాదని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబానికి ఎవరితో శతృత్వం లేదని బాధితులు చెబుతుండడంతో అనేక అనుమానాలకు తావిస్తోంది. ఎవరు, ఏ ఉద్దేశంతో బాలున్ని హత్య చేశారనేది మిస్టరీగా మారింది.

ఉదయం మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్ఐ మురళీధర్‌రాజ్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బాలుని నానమ్మ మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

వరంగల్ కలెక్టరేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం అందజేయాలని అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయకులు కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం పెద్దారపు రమేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు సాగు చేసిన పంటలకు అనుగుణంగా ఎరువులు, రుణాలు, విత్తనాలు సమకూర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా కొరత, అధిక వర్షాలతో రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిని దిగుబడి రాని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దీంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం సమర్పించారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎఫ్ నాయకులు

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1)మెసర్స్ అన్నపూర్ణ ఎంటర్‌ప్రైజెస్, పి. నం.4-105-4, బాలాజీ నగర్, ఏనుమాముల, వరంగల్-506002. నం.2) శ్రీ ఎమ్.బోదకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగం, ఇం.నం.11-22-588, ప్రతాపరుద్ర వీధి, కాశిబుగ్గ, వరంగల్-506002. నం.3) శ్రీమతి బోదకుంట్ల శ్రీలత, భర్త బోదకుంట్ల రవి శంకర్, ఇం.నం.11-22-588, ప్రతాపరుద్ర వీధి, కాశిబుగ్గ, వరంగల్-506002. వారి నుండి 30.06.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 29.06.2025 నాటికి రూ.81,18,446/- (రూపాయలు ఎనభై ఒక్క లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలభై ఆరు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన సిరాస్తి

షెడ్యూలు-E: (శ్రీ ఎం. బోదకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగంకు చెందిన ఆస్తి) రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు వరంగల్ (అర్బన్) సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో వరంగల్, వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని వరంగల్ అర్బన్ జిల్లా & మండలం, మెట్టువాడ రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం.526లో 1240.00 చ.గ.లకు సరిసమాన లేదా 1036.76 చ.మీ.ల విస్తీర్ణ ఖాళీ ప్లాట్ నం.లు 18,19,20,21,22 &23 యావత్తు. సరిహద్దులు: తూర్పు: 30 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్, పశ్చిమం: 30 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్. ఉత్తరం: ఖాళీ ప్లాట్ నం.లు 17 & 24. దక్షిణం: 40 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 1,20,00,000/-
(రూపాయలు ఒక కోటి ఇరవై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
18-10-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్-506002. టెలిఫోన్ నం. 0870-2421124, సెల్ నం. 9347205227

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్-506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 0870-2421124, సెల్ నం. 9347205227లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 24-09-2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287 టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com



దీన్‌దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ధర్మారావు

ఘనంగా దీన్‌దయాళ్ జయంతి

గీసుగొండ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, పార్టీ మొదటి జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత పండిట్ దీన్‌దయాళ్ జీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారం వద్ద గల పార్టీ జిల్లా కార్యాలయంలో దీన్‌దయాళ్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావుతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, ఆర్థికవేత్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్, నాయకులు వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు, బాకం హరిశంకర్, రంజిత్, రఘునారెడ్డి, కంది క్రాంతి కుమార్, కూచన క్రాంతికుమార్, గడల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సబ్ స్టేషన్‌లో నూతన లైన్ ప్రారంభించిన సీజీఎం రాజ్‌చౌహన్, ఎస్ఈ గౌతమ్‌రెడ్డి

నూతన విద్యుత్ లైన్ల అనుసంధానం

నెక్కొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వర్షా కాలంలో గాలివాన బీభత్సం కారణంగా విద్యుత్ సరఫరాకు కలుగుతున్న అంతరాయం నివారణకు గాను 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల మధ్య అదనపు లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్) రాజ్‌చౌహన్, వరంగల్ ఎస్ఈ గౌతమ్‌రెడ్డి తెలిపారు. నెక్కొండ మండలం రెడ్లవాడ సబ్ స్టేషన్ నుంచి పర్వతగిరి సబ్‌స్టేషన్ వరకు, చెన్నారావుపేట మండలం పాపయ్యపేట సబ్‌స్టేషన్ నుంచి గూడూరు సబ్‌స్టేషన్ల వరకు నూతనంగా నిర్మాణం చేసిన అదనపు లైన్లను బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ సరఫరా అందించుటకు అదనపు సబ్ స్టేషన్‌ల మధ్య అదనపు లైన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో డీఈ తిరుపతి, నెక్కొండ ఏడీఈ శ్రీధర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగికి చేయూత

పర్వతగిరి, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని జమాల్‌పురం గ్రామానికి చెందిన అనవత్ బాలాజీకి గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం రూ. లక్ష నగదు, 75 కిలోల బియ్యం పంపిణీ చేసి అండగా నిలిచారు. గతంలో విద్యుత్ ప్రమాదంలో రెండు కాళ్లు, చేయి కోల్పోయి ప్రాణాలతో బయట పడిన బాలాజీకి అండగా తామున్నామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బానోతు కిషన్, జాటోతు హర్షి, శ్రీరాం, రవి, రాజశేఖర్, తిరుపతి, సురేష్, కిషన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బురదమయంగా రోడ్డు



బురదమయంగా ఉన్న తిమ్మంపేట-వెంకటాపురం రహదారి

ఇబ్బందులు పడుతున్న ప్రజలు
పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

దుగ్గొండి, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): కంకర రోడ్డు గుంతలుపడి బురదమయంగా తయారుకావడంతో ఆరోడ్డుపై ప్రయాణించడానికి ప్రజలు, రైతులు అవస్థలు పడుతున్నారు. మండలంలోని తిమ్మంపేట నుంచి వెంకటాపురం వెళ్లే రోడ్డు ఇటీవల కురుస్తున్న వర్షాలతో బురదమయంగా తయారైంది. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారు. రోడ్డు గుండా నిత్యం రైతులు వ్యవసాయ బావుల వద్దకు, పొలాల వద్దకు రాకపోకలు సాగిస్తుంటారు. అదే విధంగా మండల కేంద్రానికి వచ్చి పోవడానికి ఆరహదారి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటోంది. గతంలో ఆరహదారిపై తిమ్మంపేట నుంచి వెంకటాపురంనకు ప్రైవేట్ టూరిస్టు బస్సు నడిచేదని రోడ్డు అధ్వాన్నంగా తయారు కావడంతో బస్సు రాకపోకలు నిలిచిపోయాయని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ రోడ్డు విషయమై తాము పడుతున్న ఇబ్బందిని గతంలో పలుసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిపినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పలువురు రైతులు, ప్రజలు కోరుతున్నారు.

నరకయాతన పడుతున్నాం..



బురద రోడ్డుతో అవస్థలు పడుతూ పొలాల వద్దకు వెళ్లి రావడం జరుగుతోంది. గతంలో రోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా ఉండగా ఇటీవల కురుస్తున్న వర్షాలతో రహదారి బురదమయంగా తయారైంది. దీంతో నానా ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది. అధికారులు చొరవ చూపి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

- దొనపాటి ఇంద్రారెడ్డి, రైతు, తిమ్మంపేట

వైభవంగా గడిమైసమ్మ విగ్రహప్రతిష్ఠాపన

నర్సంపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నర్సంపేట పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో గడిమైసమ్మ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య గడి మైసమ్మవిగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి అర్చకులు ఐనవోలు కృష్ణమూర్తిశర్మ మంత్రోచ్చరణల మధ్య విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. విజయ దశమి రోజున జమ్మిపూజ, సొరకాయబలి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో గుడి పూజారులు చిలువేరు కొమురయ్య, కొమ్మాలు, కుమారస్వామి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం విగ్రహ ప్రతిష్ఠాపన జరుగాల్సి ఉండగా కరోనా కారణంగా ఆలస్యమైందన్నారు. కార్యక్రమంలో పాలాయి రవి కుమార్, శివాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు నల్లమనోహర్ రెడ్డి, వెంకటేశ్వరాలయ కమిటీ అధ్యక్షుడు ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, ముదురాజ్ సంఘం అధ్యక్షుడు పొలబోయిన మురళిధర్, రెడ్డి సంఘం నాయకులు బుర్రమోహన్‌రెడ్డి, ఎర్ర యాకూబ్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, రజకసంఘం నాయకుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, పొదిల రాంచందర్ రజకసంఘం నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న పూజారులు, భక్తులు

ఆర్థిక సాయం కోసం దరఖాస్తులు చేసుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబరు25 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ముస్లిం మైనార్టీలకు చెందిన నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టి పథకానికి ఫకీర్, దూదేకుల ఇతర ముస్లిం మహిళలు ఆర్థిక సాయం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి గురువారం కోరారు. వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాథలకు రూ. 50లు ఆర్థికసాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా లక్ష విలువ చేసే ద్విచక్ర వాహనాలు ఉచితంగా పథకం ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వారికి రూ. 1,50,000, పట్టణప్రాంతానికి చెందిన వారికి రూ. 2లక్షలు ఆదాయం ఉన్న వారు అక్టోబరు 6 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తుదారుల వయస్సు 21 నుంచి 55 సంవత్సరాలు కలిగి ఉండాలని తెలిపారు.

ఉప్పరపల్లిలో పోషకాహార వారోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న రాధ

చెన్నారావుపేట, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహార వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ మాట్లాడుతూ చిరుధాన్యాలల్లో అనేక పోషకాహార పదార్థాలున్నాయని అన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, ఎక్కువ తీసుకోవాలన్నారు. జింకు ఫుడ్ తీసుకోవటం వలన రక్తహీనత రాకుండా నివారించవచ్చునని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌లో బతుకమ్మ ఆట పాటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ప్రతినిధులు, టీచర్లు విజయలక్ష్మి, సరోజన, ఆయాలు నీలమ్మ, శారద, కట్టమ్మ, సీఏలు శ్యామల, మంజుల, శరత్‌బాబు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

వ్యవసాయమార్కెట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మునీశ్వర్

నర్సంపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) నిజామాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో ఈనెల 27న జరిగే వ్యవసాయమార్కెట్ కార్మికుల రెండవ మహాసభను విజయవంతం చేయాలని వ్యవసాయమార్కెట్ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ పిలుపు నిచ్చారు. పట్టణంలో కార్మికులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయమార్కెట్ల సంఖ్యను పెంచి క్రయవిక్రయాలను కొనసాగించాలన్నారు. మార్కెట్లలో పనిచేసే హమాలీ, దాడువాయి, చాట, చీపురు, స్వీపర్ కార్మికులకు పని భద్రత కల్పించాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయడంతో పాటు కార్మికుల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 27న నిజామాబాద్‌లో జరిగే సభను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కనకమల్లు, లక్ష్మయ్య, రాజు, సారంగం, సాయిలు, పాణి, కుమార్, సోమయ్య తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



నర్సంపేటలో కార్మికులతో కలిసి మాట్లాడుతున్న మునీశ్వర్

లంబాడ జేఏసీ గ్రామ కమిటీ ఎన్నిక



అంగోత్ సందీప్‌నాయక్

ఖానాపురం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొడితిమాట్‌తండా లంబాడ జేఏసీ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంగోత్ సందీప్‌నాయక్, కో కన్వీనర్‌గా గుగులోత్ రాంచందర్‌నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్, జాటోత్ సదర్‌లాల్, తేజావత్ యాకుబ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి



నరసింహరావు (ఫైల్)

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇల్లంద గ్రామంలో శతాధిక వృద్ధుడైన తక్కళపెల్లి నరసింహరావు(102) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. ఇటీవల ఆయన భార్య చనిపోగా, ఆయన కూడా చని పోవడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయనకు కుమారులు దేవేందర్‌రావు, సుధాకర్‌రావులు ఉన్నారు. చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



బురాహన్‌పల్లిలో కాత్యాయని అవతారంలో అమ్మవారు

కాత్యాయని అవతారంలో అమ్మవారు

నర్సంపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు గురువారం కాత్యాయని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. పట్టణంలోని పోచమ్మగుడి వద్ద మండపంలో కొలువైన అమ్మవారికి అభిషేక పూజలు, ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో దేవండ్ల మౌనిక, రాంబాబు, బోళ్ల సుమలత, అశోక్, చెన్నారపు నీరజ, మహేందర్, తవటం వెన్నెల, నిశాంత్, ఆరెపల్లి వైడూర్యం, బాబు, ఆరెపల్లి అంజలి, పృథ్వీ, కోళ్లపద్మ, సంపత్, గద్దె శ్రీనివాస్, మమత, హనుమకొండ సంజీవ, తదితర దంపతులు, భక్తులు పూజలు చేశారు.

● రాయపర్తి(ఆంధ్రజ్యోతి): మండలంలోని బురాహన్‌పలి, పెర్కవేడు గ్రామాల్లో కాత్యాయని అవతారంలో గురువారం దర్శనమిచ్చారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నాల్గవ రోజుకు చేరుకోగా భక్తులు అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు.

గ్రామాల్లో పీపీసీ సెంటర్లను ఏర్పాటు చేయాలి

రాయపర్తి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో అదనంగా పీపీసీ సెంటర్లను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాసు సూచించారు. గురువారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రస్తుతం 26 పీపీసీ సెంటర్స్‌కు అదనంగా 23 పీపీసీ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులకు ఇన్‌టైంలో అమౌంట్ రావడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, సీసీలు స్వామి, యాదగిరి, సమ్మయ్య, సుధాకర్, పావని, వీవోఏలు కరుణ, నవల, హసిన, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్



మాట్లాడుతున్న మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి మోసం చేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని కదారిగూడెం విలేకర్లతో మాట్లాడుతూ భార త ప్రధాని మోదీ దేశ అభివృద్ధి కోసం, ప్రజల పై భారం పడకుండా దసరా కానుకగా జీఎస్టీ పన్నులు తగ్గించారని గుర్తు చేశారు. లేని మా టలు చెప్పి దొంగ హామీలిచ్చి ఇప్పటి వరకు నెరవేర్చకుండా జనంలోకి పోయే ముఖం కాంగ్రెస్‌కు లేదన్నారు. మహిళలు ప్రతీ నెలా రూ. 2500, వంట గ్యాస్ రూ. 500 కే సిలిండర్, వికలాంగులకు రూ. 6 వేలు, వితంతువులకు, వృద్ధులకు రూ. 4వేలు విస్మరించారన్నారు.

బతుకమ్మ వేడుకలకు నిధులు కేటాయించని ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రాంత మహిళలకు ఎంతో ప్రీతిపాత్రమైన బతుకమ్మపండగ ఉత్సవాల ఏర్పాటుకు అవసరమైన నిధులను గ్రామపంచాయతీలకు కేటాయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ వేడుకలను అవసరమైన నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులకు ఆయన పిలుపునిచ్చారు. చందాలను సేకరించి బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను చేసుకునే దుస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ ఆర్థిక స్తోమతను బట్టి గ్రామాలలో బతుకమ్మ ఏర్పాట్లను చేసి వేడుకలు ఘనంగా జరిగేలా చూడాలని ఆయన కోరారు.



సమావేశంలో ఎన్నిక పత్రాలను అందిస్తున్న సిద్దెన రమేష్

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమం

మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్

చెన్నారావుపేట, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. గురువారం మండలంలోని పాపయ్యపేట, అమృతండా గ్రామాల్లో స్థానిక ఎన్నికల సమావేశాన్ని నిర్వహించి, నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. పాపయ్యపేట గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఉప్పరి కొంరయ్య, అమృతండా అధ్యక్షుడిగా బోడ నర్సింహా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల రవి, ఉపాధ్యక్షుడిగా అబ్బదాసు సుధాకర్, బుడిగే వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అన్నబోయిన అనిల్, కోశాధికారిగా ముర్రి వీరాస్వామి, యూత్ ప్రెసిడెంట్‌గా మేడి సాయి, అలాగే అమృతండా ఉపాధ్యక్షుడిగా మంగిలాల్, ప్రధాన కార్యదర్శిగా భూక్యబాలు, సహాయ కార్యదర్శిగా నూనావత్ నర్సులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరోద్దీన్, మాజీ సర్పంచ్ మజ్జిక రాంబాబు, భూక్య భాస్కర్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మండల ఉపాధ్యక్షుడు ఈర్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల కమిటీ ఎన్నిక

ఖానాపురం, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): ఖానాపురం మండల బీఆర్ఎస్ ఎన్నికల కమిటీని, పరిశీలకుడిని గురువారం నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎన్నుకున్నారు. మండల ఎన్నకల కమిటీ కన్వీనర్‌గా బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సభ్యులుగా వేములపల్లి ప్రకాశ్‌రావు, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, ఎస్కే మౌలాన, గుగులోత్ బాలునాయక్‌లను నియమించారు. అదేవిధంగా మండల ఎన్నికల పరిశీలకుడిగా నర్సంపేటకు చెందిన నల్లా మనోహర్‌గౌడ్‌లను నియమించారు.

గవిచర్ల గౌడ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

సంగెం, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): గీత కార్మికులు బావితరాల కార్మికుల ఉపాధి కోసం గ్రామాల్లో అధికంగా తాటి, ఈత చెట్లను నాటి పెంచుకోవాలని మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని గవిచర్ల గ్రామ గౌడ సంఘానికి చెందిన కమ్యూనిటీ హాల్‌లో జరిగిన వార్షిక సమావేశం గౌడ సంఘం అధ్యక్షుడు గుళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా గ్రామ గౌడ సంఘానికి ఎన్నికలను నిర్వహించగా అధ్యక్షుడిగా గుళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా దొనికెల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మందపూరి అశోక్‌గౌడ్, కోశాధికారిగా కూనూరి రమేష్‌గౌడ్, డైరక్టర్లుగా దొనికెల శ్రీధర్‌గౌడ్, గుళ్లపల్లి రాజుగౌడ్, కొయ్యడి సదయ్యగౌడ్, బొమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, గుండబోయిన భాస్కర్ గౌడ్, గోపగాని శ్రీధర్‌గౌడ్, పోషాల కుమారస్వామి గౌడ్‌లు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ ప్రతినిధులు తెలిపారు.

మొరం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు



ఎస్సారెస్పీ నుంచి మొరం తరలించిన దృశ్యం

వర్ధన్నపేట సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సారెస్పీ డీఈ కిరణ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణ శివారులోని డీసీ తండా సమీపంలో గుబ్బెడితండా వద్ద అక్రమంగా ఎస్సారెస్పీ కాల్వ వెంట ఉన్న మొరాన్ని తరలిస్తున్నారు అనే విషయం తెలిసిందని స్పష్టం చేశారు. భారీ పొక్లెయిన్లు, టిప్పర్లతో పాటు స్థానికంగా కొంతమంది జేసీబీ ట్రాక్టర్‌లతో సైతం తరలిస్తున్నారన్నారు. ఈ మధ్య కాలంలో ఎవరికీ మొరాన్ని తీసుకెళ్లేందుకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. గత నెలలో ఓ వ్యక్తికి మూడు రోజుల పాటు మాత్రమే అనుమతి ఇచ్చామని ఆ గడవు పూర్తయిందని స్పష్టం చేశారు. పోలీసులు దాడి చేసి ఓ టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిసిందని దానిపై ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని పోలీసులను కోరుతామని వివరించారు.

బతుకమ్మ సంబరాలు

నర్సంపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినులు, అధ్యాపకులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో చేసిన బతుకమ్మలను ఒక చోట పెట్టి బతుకమ్మపాటలు పాడుతూ ఆడిపాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేందర్, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ద్వారకపేట రోడ్‌లోని మహిళాబ్యాంక్ ఆవరణలో గురువారం బ్యాంకు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ ఆడుకోవడం సంతోషంగా ఉందని రాజేశ్వరి అన్నారు. కార్య క్రమంలో బ్యాంక్ కార్యదర్శి ఇమ్మడి పద్మ, గొర్రెరాధ, కీసరి విజయ, గండు శ్రీదేవి, గొడిశాల వనజ, నిర్మల, రాపాక మాణిక్యం, మండల పద్మ, రజిత, పూజారి ప్రసన్న, పాలడుగుల అనిత, పెండెం స్పందన, రాజ్యలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.



నర్సంపేట ప్రభుత్వజూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళాఅధ్యాపకులు, విద్యార్థినులు

విశ్వకల్యాణం ఆర్ఎస్ఎస్ లక్ష్యం

నెక్కొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : స్వయంసేవక్ విశ్వకల్యాణం లక్ష్యంగా పర్యావరణాన్ని రక్షించడం, కుటుంబ విలువలను కాపాడుకోవడం, స్వదేశీ విధానాన్ని అనుసరించడం, నైతికంగా జీవించడం, సామాజిక సమరస్యతను అనుసరించడం అనే ఐదు అంశాల్లో ఆచరణలో నిలిస్తే సమాజంలో మార్పు వస్తుందని ఆర్ఎస్ఎస్ వక్త విఘ్నేశ్వర్ సూచించారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం స్థానిక మహేశ్వరి గార్డెన్‌లో విజయదశమి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిస్మృతి అనైక్యత కారణంగా భారతదేశం అనేక శతాబ్దాలపాటు బానిసత్వంలోకి జారుకుందని గుర్తుచేశారు. చరిత్ర తెలుసుకొని ఏకాత్మత సాధించడం ప్రతి స్వయంసేవకుడి బాధ్యత అన్నారు. ఈ దిశగా 1925లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని ప్రారంభించారి తెలిపారు.

ప్రతీ రోజు జరిగే శాఖలో వ్యక్తి నిర్మాణం జరుగుతుందని ఇక్కడి నుండే దేశాన్ని ముందుకు నడిపించే సైనికులు, నాయకులు, దేశభక్తులు తయారవుతున్నారని చెప్పారు. సంఘం ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఎదిగిందంటూ ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ్ చాలక్ పరిపాటి ఇంద్రసేనారెడ్డి, తాళ్లూరి లక్ష్మయ్య, కొమురవెల్లి సతీష్, పింగిలి మోహన్‌రెడ్డి, నాయిని అశోక్, అంబాల రాంగోపాల్, దామచర్ల రామారావు, సింగారపు సురేష్, పసుల అశోక్, బోళ్ల రంజిత్, కాసుల రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : వరంగల్
Warangal ACO - 9985410955,
Wardhannapet SR - 9030847926
Warangal -2 SR- 9154400953,
Narsampet SR -7702378153 ACM - 9985411664